## విలేకరులు కావలెను

**పెన్ సత్తా తెలుగు దినపత్రిక**

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 4 | సంచిక :58 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | మంగళవారం 21 జూలై 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool


# వాస్తవాలను ప్రజలకు వివరించాలి



- సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల ప్రైవేటీకరణ.. అది దుష్ప్రచారమే!
- డాక్యుమెంట్ రైటర్లకు ఉపాధి మార్గాలు చూపిస్తాం
- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు
- “ప్రజలకు మెరుగైన రిజిస్ట్రేషన్ సేవలందించేందుకు ప్రభుత్వం కత నిశ్చయంతో ఉంది

**అమరావతి**

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటీకరిస్తున్నారంటూ కొందరు పని గట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని... దీనిపై వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ప్రజలకు వివరాలు 2లో..



## తొలి రోజే దుమారం

- నీట్, అయోధ్యలో విరాళాల చోరీ, విద్యార్థుల నిరసనలపై పార్లమెంట్‌లో ప్రతిపక్షాల ఆందోళనలు
- పలుమార్లు వాయిదాపడిన ఉభయ సభలు
- ‘ఇండియా’కూటమి నేతల ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో ఉభయసభలు హోరెత్తిపోయాయి
- తామిచ్చిన వాయిదా తీర్మానాలపై చర్చ కు విపక్షాలు పట్టుబట్టాయి





## 'తల్లీ--బిడ్డ ఎక్స్‌ప్రెస్'కు 500 కొత్తవాహనాలు

- పరిశీలించిన సీఎం చంద్రబాబు
- ప్రజలకు ఈ సేవలపై స్పష్టమైన అవగాహన కలిగేలా, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన బ్రాండింగ్ డిజైన్లకు ముఖ్యమంత్రి ఆమోదం

**అమరావతి**

రాష్ట్రంలో మాతా-శిశు సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోన్న ప్రభుత్వం గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు మరింత నాణ్యమైన, సురక్షితమైన రవాణా సేవల్ని అందించేందుకు కొత్తగా 'తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్' వాహనాలను అందుబాటులోకి తెస్తోంది. ఈ వాహనాలను సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎం క్యాంపు కార్యాలయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమం కోసం సిద్ధం చేసిన వాహనాల రూపకల్పన, వివరాలు 2లో..






## కోరలు చాస్తున్న పేదరికం

- పాకిస్థాన్‌ను చుట్టుముట్టిన ఆర్థిక సంక్షోభం..
- పాకిస్థాన్‌లో ప్రమాదకర స్థాయికి చేరిన పేదరికం
- గడిచిన ఆరేళ్లలో 21.8శాతం నుంచి 28.9శాతానికి పెరిగిన వైనం
- పట్టణాలతో పోలిస్తే గ్రామాల్లోనే ఎక్కువ ప్రభావం

## ‘అపార్’ తల్లిదండ్రుల ఇష్టం

- సమ్మతి పత్రంలో ఆప్ట్-అవుట్ ఆప్షన్ ఉండాల్సిందే
- ఆ మేరకు సవరణలు చేపట్టాలి
- సీబీఎస్ఈకి ఆదేశాలు జారీ చేస్తామన్న సుప్రీంకోర్టు
- దేశవ్యాప్తంగా ఒడిశా హైకోర్టు తీర్పు అమలుకు నిర్ణయం






## డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళనలు కొనసాగుతాయి

- కేంద్రమంత్రి జేపీ నడ్డాతో కాక్రోచ్ జనతా పార్టీ నాయకుల భేటీ


## ఆక్వా కల్చర్ రంగాన్ని ఆదుకోండి



- సోయాబీన్ మీల్ దిగుమతికి అనుమతివ్వండి
- ఏరియేటర్లు, ప్రాసెస్ చేయని పొగాకుపై జీఎస్టీ తగ్గించండి
- రొయ్యల మేత తయారీలో ప్రధాన ముడిసరుకైన సోయాబీన్ మీల్ ధరలు విపరీతంగా పెరగడంతో, మేత తయారీ ఖర్చులు పెరిగాయి
- ముగ్గురు కేంద్ర మంత్రులకు వేర్వేరుగా లేఖలు రాసిన సీఎం చంద్రబాబు

**అమరావతి**

జన్యుపరంగా మార్పు చేసిన సోయాబీన్ మీల్ ను దిగుమతి చేసుకునేందుకు రొయ్యల మేత తయారీ దారులకు అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ కు లేఖ రాశారు. రొయ్యల మేత తయారీలో ప్రధాన ముడిసరుకైన సోయాబీన్ మీల్ ధరలు విపరీతంగా పెరగడంతో, మేత తయారీ ఖర్చులు పెరిగాయని వివరించారు. దీనివల్ల రొయ్యల రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని సీఎం స్పష్టం చేశారు. దేశంలో రొయ్యల మేత కొరతను తీర్చేందుకు, ధరల నియంత్రణకు సోయాబీన్ మీల్ దిగుమతికి అనుమతి ఇవ్వాలని కోరారు. 2021లోనూ రొయ్యల మేత తయారీదారులకు పరిమిత స్థాయిలో దిగుమతి చేసుకునేందుకు అనుమతులిచ్చారని వివరాలు 2లో..



## అంతరిక్ష రంగంలో యువత అద్భుతాలు

- వర్షాలు బాగుండాలి
- వర్షాకాల సమావేశాలూ బాగుండాలి
- రెండూ బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది
- పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభంలో మోదీ పిలుపు
- “దేశ పురోగతిలో యువత పాత్ర అత్యంత కీలకం
- వారి సామర్థ్యాలు, ఆకాంక్షలు అంతరిక్షమంత విశాలమైనవి.
- 56 ఏళ్ల యువకుని గురించి మాట్లాడట్లేదు
- రాహుల్‌కు మోదీ చురక

# ఢిల్లీ రణరంగం

### ఉద్రిక్తంగా చలో పార్లమెంట్ పిలుపు



- సిజెపి కార్యకర్తల రాకతో పార్లమెంట్ వద్ద ఉద్రిక్త
- పోలీస్ బారికేడ్లను దాటుకుని వచ్చిన వేలదిమంది
- ర్యాలీని అడ్డుకునేందుకు పోలీసుల లాఠీఛార్జి
- భాష్పవాయువు గోళాలను ప్రయోగించిన పోలీసులు
- పోలీసుల లాఠీలకు బెదరని యువకుడు
- కొట్టండి సర్ అంటూ.. గట్టిగా అరుస్తూ నిరసన

వివరాలు 2లో..



### జెపి నడ్డాతో కాక్రోచ్ జనతా ప్రతినిధుల భేటీ

- పరీక్షల నిర్వహణా లోపాలపై ప్రశ్నలు
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు పట్టు
- పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందచేత
- దీక్ష విరమిస్తున్నట్లు సోనమ్ వాంగ్‌చుక్ వెల్లడి
- అమిత్ షాతో ధర్మేంద్ర ప్రధాన్ భేటీ





# 'ఢిల్లీ' రణరంగం..

దిల్లీ: నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యా వ్యవస్థలో సంస్కరణలు అమలు చేయాలని డిమాండు చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన చలో పార్లమెంటు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. వేల మంది సీజేపీ మద్దతుదారులు పార్లమెంటువైపు దూసుకురావడం, బారికేడ్లను దాటి వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకుని బాష్పవాయు గోళాలు ప్రయోగించడం, లాఠీఛార్జి చేయడంతో ఆ ప్రాంతం రణరంగాన్ని తలపించింది. పలుచోట్ల రాళ్లు రువ్వడం, ఘర్షణ పడటం, తోపులాటలతో అటు పోలీసులు, ఇటు ఆందోళనకారులు గాయపడ్డారు. చాలా మంది రక్తమోడుతున్న వీడియోలు వైరలయ్యాయి. ఆందోళనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సీజేపీతో చర్చలు జరిపింది. కేంద్ర మంత్రి నడ్డాతో జరిగిన చర్చల్లో తమ డిమాండ్లపై సానుకూల స్పందన వచ్చినట్లు సీజేపీ ప్రకటించింది. ఈ డిమాండ్లలో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కీలకం కావడం గమనార్హం. ఇక ఆందోళనలకు కేంద్ర బిందువుగా నిలిచిన మంత్రి ధర్మేంద్ర ప్రధాన్.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను కలిసి సుదీర్ఘంగా చర్చించారు. అయితే వివరాలేమీ వెల్లడి కాలేదు.

**ఇదీ జరిగింది...**

సీజేపీ చలో పార్లమెంటు పిలుపుతో సోమవారం నాటికి వేల మంది దిల్లీకి చేరుకున్నారు.

ఉదయం 11.15 గంటల సమయంలో ఆందోళనకారులు గ్రూపులుగా విడిపోయి నినాదాలు చేస్తూ జంతర్ మంతర్ నుంచి పార్లమెంటువైపు బయలుదేరారు. వారిలో పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లు, యువత ఉన్నారు. కొంత మంది పాఠశాల యూనిఫాంలోనే వచ్చారు. మరికొంత మంది కాక్రోచ్ కాస్ట్యూమ్స్ ధరించారు.

11.25 గంటల సమయంలో భారత్ మాతా కీ జై అంటూ పలుచోట్ల బారికేడ్లను ఛేదించి హైసెక్యూరిటీ జోన్‌లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత తలెత్తింది.

వారిని అడ్డుకునేందుకు పోలీసులు బాష్పవాయు గోళాలను ప్రయోగించారు. లాఠీఛార్జి చేశారు. సెంట్రల్ సెక్రటేరియట్ మెట్రో స్టేషన్, పార్లమెంటు వీధి, పటేల్ చౌక్, రైల్ భవన్, శాస్త్రి భవన్ ప్రాంతాల్లో పోలీసులు బాష్పవాయు గోళాలను ప్రయోగించారు.

ఆందోళనకారుల్లో కలిసిపోయిన కొందరు దుండగులు.. రాళ్లు, ఇతర వస్తువులను పోలీసులపైకి విసిరారు. దీంతో దాదాపు 50 మంది పోలీసులకు గాయాలయ్యాయి. చాలా మంది పోలీసులు రక్తమోడుతూ కనిపించారు. దిల్లీ నార్త్ డీసీపీ రాజా బాంథియా గాయపడిన వారిలో ఉన్నారు. పోలీసులు మాత్రం 118 మంది తమ సిబ్బంది గాయపడ్డారని చెప్పారు.

ఆందోళనలో పాల్గొన్న వారిని ఎక్కడికక్కడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొంత మంది ఆందోళనకారులు గల్లీల్లో నుంచి పార్లమెంటు వద్దకు చేరుకునేందుకు ప్రయత్నించారు.

ఆందోళనకారులకు, పోలీసులకు మధ్య ఘర్షణ సందర్భంగా పలువురు గాయపడ్డారు. చాలామందికి తీవ్ర గాయాలయ్యాయి. 100 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 65 మంది ఆసుపత్రికి వచ్చారు.

**జంతర్ మంతర్ వేదిక తొలగింపు**

జంతర్ మంతర్‌వద్ద సీజేపీ ఏర్పాటు చేసుకున్న వేదికను పోలీసులు తొలగించారు. అయినా వందల మంది వర్షంలోనే అక్కడి నుంచి కదల్లేదు.

కన్నాట్‌ప్లేస్‌లో రాళ్ల దాడి జరిగిన దృశ్యాలు బయటకు వచ్చాయి. పార్కింగ్ చేసిన వాహనాలను కొందరు ధ్వంసం చేశారు. అవి తమవేనని పోలీసులు తెలిపారు.

సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, వాంగ్‌చుక్ సతీమణి గీతాంజలి తదితరులు తమ దీక్షా వేదికను కేరళ హౌస్‌వద్దకు మార్చుకున్నారు. వాంగ్‌చుక్‌ను తరలించిన తర్వాత తాను చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షను దీప్కే సోమవారం విరమించారు. ప్రభుత్వం ఉత్తర కొరియా తరహాలో అణచివేతకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. మరోవైపు వాంగ్‌చుక్ మాత్రం తన దీక్షను ఆసుపత్రిలో కొనసాగిస్తున్నారు.

**ఇంటర్నెట్ బంద్**

ఆందోళనకారులు సంయమనం పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. శాంతి భద్రతలకు సహకరించాలని కోరారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. మెట్రో స్టేషన్లను మూసివేశారు.

పార్లమెంటు వీధి ప్రాంతంలో డ్రోన్లతో ఆందోళనలను చిత్రీకరించడంపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆందోళనకారుల్లో చాలామంది విద్యార్థులు కాదని పోలీసులు గుర్తించారు. దీంతోపాటు పాక్ సోషల్ మీడియా ద్వారా చేస్తున్న ప్రచారంపైనా దృష్టి సారించారు.

**పిల్లల నుంచి పెద్దలదాకా.. సీజేపీ చలో పార్లమెంటుకు భారీ స్పందన**

దిల్లీ: ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యా వ్యవస్థలో సంస్కరణలు చేపట్టాలని సీజేపీ చేపట్టిన చలో పార్లమెంటుకు వేల మంది తరలివచ్చారు. దేశంలోని అనేక రాష్ట్రాల నుంచి పిల్లల నుంచి పెద్దలదాకా భారీగా హాజరయ్యారు. విద్యార్థులు ప్లకార్డులతో వచ్చి ఆందోళనలో పాల్గొన్నారు. దీంతో మధ్య దిల్లీ జన సంద్రమైంది. కొంత మంది పాఠశాల దుస్తుల్లోనే వచ్చి ఆందోళనల్లో పాల్గొన్నారు.

జనమంతా గ్రూపులుగా విడిపోయి ప్లకార్డులు, జెండాలతో నిరసనలో పాల్గొన్నారు. పార్లమెంటువైపు కదిలారు.

రాత్రంతా రైళ్లు, బస్సుల్లో ప్రయాణించినవారు కేవలం బ్యాక్ ప్యాక్‌లతోనే వచ్చారు.

వర్షం పడటంతో చాలా మంది గొడుగులను తెచ్చుకున్నారు.

పార్లమెంటుకు దారితీసే రోడ్లను పోలీసులు మూసివేశారు. ఆందోళనకారులను అదుపులోకి తీసుకుని తరలించేందుకు బస్సులను సిద్ధంగా ఉంచారు.

ఆందోళనకారులకు మద్దతు తెలుపుతున్న యోగేంద్ర యాదవ్

**స్కూలుకని చెప్పి..**

అన్షిక అనే 17 ఏళ్ల విద్యార్థిని పాఠశాలకు వెళ్తున్నానని చెప్పి నేరుగా మధ్య దిల్లీకి చేరుకున్నారు. సీజేపీ చేపట్టిన ఆందోళనలో పాల్గొన్నారు. చలో పార్లమెంటులో భాగంగా సహచరులతో కలిసి ఆమె బారికేడ్లు దాటేందుకు ప్రయత్నించారు. మహిళా పోలీసు ఆమెను లాగిపడేశారు. తనను కాళ్లు పట్టుకుని లాగారని, ఇద్దరు మహిళా పోలీసులు గట్టిగా పట్టుకున్నారని అన్షిక ఆరోపించారు.

ఆందోళనలో పాల్గొనేందుకు బిహార్, మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్, హరియాణా తదితర రాష్ట్రాల నుంచి మహిళలు భారీగా తరలివచ్చారు. వీరంతా వాట్సప్ గ్రూపులను ఏర్పాటు చేసుకుని దిల్లీలో కలుసుకున్నారు. శాంతియుతంగా ఆందోళన చేసేందుకు వచ్చామని వారంతా తెలిపారు. ఇప్పుడు అరెస్టు చేసి తరలించినా కాక్రోచ్‌లలా మళ్లీ మళ్లీ వస్తామని స్పష్టం చేశారు. వాటిలా లక్షల సంవత్సరాలు ఉనికిలో ఉంటామని తేల్చి చెప్పారు.

ట్రాన్స్‌జెండర్లూ ఆందోళనలో పాల్గొన్నారు. తాము పుణె నుంచి వచ్చామని, వాట్సప్ గ్రూపులో మాట్లాడుకుని బస్సులో దిల్లీ చేరుకున్నామని వారు తెలిపారు.

బిహార్‌లోని వైశాలి నుంచి 20 ఏళ్ల కిస్మత్ ఒంటరిగా దిల్లీ వచ్చారు. ఇంట్లో అబద్ధం చెప్పి వచ్చానని, దిల్లీ వెళ్తున్నానని చెబితే కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతారని ఆమె వివరించారు.

మహిళలను పురుష పోలీసులు కొట్టడాన్ని చూశానని కుమార్తె, కుమారుడితో కలిసి ఆందోళనలో పాల్గొనేందుకు వచ్చిన శోభ అనే మహిళ తెలిపారు.

తాము శాంతియుతంగానే ఆందోళనకు దిగామని, పోలీసులే బల ప్రయోగం చేశారని ఓ ఆందోళనకారుడు ఆరోపించారు.

సందీప్ అనే విద్యార్థి రక్తమోడుతూ ఫుట్‌పాత్‌పై కూర్చుని ఉండటం కనిపించింది. లాఠీఛార్జిలో గాయపడ్డానని అతడు తెలిపాడు. తనను పోలీసులు ఈడ్చుకెళ్లారని ఆరోపించాడు.

చలో పార్లమెంటు కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ, పార్టీ సీనియర్ నేత బృందా కారాట్ తదితరులు

**'కొట్టండి సర్..'**

చలో పార్లమెంటు నేపథ్యంలో భారీగా మోహరించిన పోలీసులు, పారామిలిటరీ బలగాలు.. ఆందోళనలకు దిగిన యువతపై బాష్పవాయు గోళాలను ప్రయోగించాయి. లాఠీ ఛార్జి చేశాయి. దీంతో వారంతా చెల్లాచెదురయ్యారు. ఒక యువకుడు మాత్రం పోలీసులకు ఎదురుగా నిల్చుని 'కొట్టండి సర్.. కొట్టండి' అంటూ అరిచారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో వైరలైంది.

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యా వ్యవస్థలో సంస్కరణలు చేపట్టాలని, నీట్ లీక్‌తో ఆత్మహత్యలకు పాల్పడ్డ విద్యార్థుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని వారు డిమాండు చేశారు. ఆందోళనలో ఏఐఎస్ఏ, కేవైఎస్, ఎస్ఎఫ్ఐతోపాటు పలు సంఘాలు పాల్గొన్నాయి.

పోలీసులు అడ్డుకుని చెల్లాచెదురు చేసినా ఆందోళనకారులు మళ్లీ గుమికూడారు. బారికేడ్ల వద్దకు చేరుకున్నారు. వాటిపై నుంచి దూకేందుకు ప్రయత్నించారు. కొంత మంది రోడ్లపై కూర్చుని నినదించారు.

ఆందోళన సందర్భంగా సోనం వాంగ్‌చుక్ సతీమణి గీతాంజలి ఆంగ్మోను భద్రతా సిబ్బంది కొట్టారని, జుట్టుపట్టి ఈడ్చారని వచ్చిన ఆరోపణలను పోలీసులు ఖండించారు. ఆమెతోపాటు 12 ఏళ్ల బాలిక, మరో 40-50 మంది గాయపడ్డారని వచ్చిన వార్తలను తోసిపుచ్చారు. అవి తప్పుడు ఆరోపణలని, తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని స్పష్టం చేశారు.

సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేను నిర్బంధించామన్న వార్తలను పోలీసులు కొట్టిపడేశారు.

జంతర్ మంతర్‌వద్ద సీజేపీ ఆందోళన వేదికను పోలీసులు ధ్వంసం చేశారు. టార్పాలిన్లు, కార్పెట్లు, పరుపులు, ఇతర సామగ్రిని తొలగించారు.

యువత చెప్పేది వినాలని, వారితో చర్చలు జరపాలని కేంద్రానికి ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్ విజ్ఞప్తి చేశారు. లాఠీఛార్జికి బదులు చర్చలతో ప్రయోజనం ఉంటుందని అభిప్రాయపడ్డారు.

# పొత్తులకు వైసీపీ ప్రయత్నాలు

**విజయవాడ :** జగన్ వచ్చే ఎన్నికల్లో పొత్తుకు సిద్ధమవుతున్నారా? అంటే రాజకీయాల్లో ఏదైనా జరగొచ్చు. ఎప్పుడూ దేనినీ తోసిపుచ్చలేం. ప్రచారమని ఇప్పుడు అనుకున్నా.. బలమైన ప్రత్యర్థిని మట్టికరిపించాలంటే తన బలగాన్ని కూడా పెంచుకోవాల్సి ఉంటుంది. అదే యుద్ధనీతి. రీతి కూడా. ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉంది. అయితే కూటమి పాలనపై వామపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నాయి. చంద్రబాబు పాలనపై విరుచుకుపడుతున్నాయి. అలాగే ప్రతి సమస్యపై పోరాడుతున్నాయి. మరొకవైపు కూటమి లో జరుగుతున్న ప్రతి ఘటనను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎర్రదండు కార్యక్రమాలను రూపొందిం చుకుంది కూటమిలో బీజేపీ ఉండటంతో సహజంగానే వామపక్షాలు జగన్ కు చేరువవుతాయంటున్నారు. అలాగని జగన్ కూడా బీజేపీకి దూరం కాదు. కానీ ప్రత్యక్షంగా పొత్తు లేదు కాబట్టి వైసీపీతో కలసి నడవటానికి ఎర్రన్నలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. సీపీఐ నేత రామకృష్ణ ఇటీవల కాలంలో పదే పదే విమర్శలు చేయడం, సీపీఐ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య సయితం ప్రతి అంశంపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్పందించడం ఇందుకు ఉదాహరణగా చూపుతున్నారు. అలాగేఇక సీపీఎం తొలి నుంచి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగానే గళం విప్పుతూనే ఉంది. ఈ రెండు పార్టీలతో కలసి జగన్ వెళతారన్న ప్రచారం జరుగుతుంది. ఇప్పటి వరకూ జగన్ ఒంటరిగానే పోటీ చేస్తూ వచ్చారు. వామపక్షాలు మాత్రం ఒకసారి పవన్ తో కలసి పోటీ చేసి ఒక్క స్థానాన్ని కూడా దక్కించుకోలేదు. ఆ మాట కొస్తే రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ శాసనసభలో వామపక్షాలకు ఇప్పటి వరకూ ప్రాతినిధ్యం లేదు. అయితే జగన్ కు తన బలం, బలగంపై అపార నమ్మకం ఉంది. ఒంటరిగానే పోటీ చేయాలన్న తపన ఉంది. కానీ కూటమిని ఎదుర్కొనాలంటే ఓటు బ్యాంకు లేకపోయినా గట్టి వాయిస్ ఉన్న వామపక్ష పార్టీలు తోడుగా



నిలిస్తే కొంత రాజకీయంగా ఉపయోగం ఉంటుందని జగన్ భావిస్తున్నట్లు తెలిసింది. అయితే దీనిపై ఇంకా క్లారిటీ లేకపోయినా వామపక్షాలతో జగన్ పొత్తు పెట్టుకునే అవకాశాలు మాత్రం కొట్టిపారేయలేం.వైసీపీ గత ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోయింది. 151 స్థానాల నుంచి 11కు పడిపోయింది. దీనికి కారణాలు ఏంటన్నవి అందరికీ తెలిసినా.. వైసీపీకి మాత్రం ఇంకా బోధపడలేదు. దీంతో ఇటు పార్టీలోను, అటు నాయకుల్లోనూ మార్పు కనిపించడం లేదన్న వాదన ఉంది. వాస్తవానికి ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు కామనే అయినా.. కారణాలు తెలుసుకుని ముందుకు సాగాల్సిన అవసరం పార్టీలపై ఉంటుంది. వాటిని సరిదిద్దుకునే ప్రయత్నం చేయాలి.ప్రస్తుత ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత లేదా పుట్టబోయే వ్యతిరేకత తమకు మేలు చేస్తుందని వైసీపీ నాయకులు అంచనా వేసుకుంటున్నారు. వాస్తవానికి ఇది పార్టీ అధిష్టానంలోనే ఉంది. అందుకే క్షేత్రస్థాయి నాయకులు కూడా అదే దారిలో నడుస్తున్నారు. దీంతో వైసీపీలో సరైన దిశానిర్దేశం లేకుండానే నాయకులు ముందుకు సాగుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఫలితంగా పార్టీ పుంజుకునే విషయంలో ఇంకా వెనుక బడే ఉందన్నది వాస్తవం.ముఖ్యంగా నియోజకవర్గాల స్థాయిలో పార్టీకి భారీ ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే వైఖరి పార్టీకి కలిసి రాకపోగా.. వివాదాలకు కేంద్రంగా మారుతోంది. దీనిని సరిచేయాల్సి పార్టీ అధిష్టానం కూడా మౌనంగానే ఉండడం గమనార్హం. అంతా నేతలే చూసుకుంటారులే అనే ధోరణి అవలంభించడంతో పరిస్థితి ఇబ్బందిగానే ఉందన్నది పార్టీకి తెలిసినా.. నాయకులకు ఎలాంటి దిశానిర్దేశం చేయడం లేదు. ప్రస్తుతం ఉత్తరాంధ్రలో కేవలం నలుగురైదుగురు నాయకులు మాత్రమే యాక్టివ్‌గా ఉన్నారు.సీమలో కూడా కేవలం ఇద్దరు ముగ్గురు నేతలు మాత్రమే వాయిస్ వినిపిస్తున్నారు. ఇక, ఉభయ గోదావరి, ఉమ్మడి కృష్ణాలో ఒకరిద్దరు కూడా తక్కువగానే ఉన్నారు. గుంటూరులో అయితే.. అంబటి రాంబాబు కేంద్రంగానే వైసీపీ రాజకీయాలు సాగుతున్నాయి. ఇలా.. చేయడం వల్ల పార్టీపరంగా వచ్చే ఇమేజ్ మాట ఎలా ఉన్నా.. పోతున్న ఇమేజే ఎక్కువగా ఉంది. దీంతో రాజకీయంగా వైసీపీ పుంజుకోవడం కూడా కష్టమేనన్న భావన వ్యక్తమవుతోంది. మొత్తంగా ఈ రెండేళ్లలో పార్టీ పెద్దగా పుంజుకున్నది అయితే లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటీకరిస్తున్నారనే అంశం సమీక్షలో ప్రస్తావనకు వచ్చింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రజలకు మెరుగైన రిజిస్ట్రేషన్ సేవలందించేందుకు ప్రభుత్వం కత నిశ్చయంతో ఉంది. రిజిస్ట్రేషన్ సేవలను మరింత సులభతరం చేసేలా రిజిస్ట్రేషన్ సేవా కేంద్రం--ఖఓలను ఏర్పాటు చేస్తున్నాం. ఇది ప్రైవేటీకరణ ఎంత మాత్రమూ కాదు. పాస్ పోర్టు సేవా కేంద్రాల తరహాలోనే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు పని చేస్తాయి. పాస్ పోర్టు సేవా కేంద్రాల పనితీరు ఏ విధంగా జరుగుతుందోం ఆ తర్వాత ప్రక్రియ ఏ విధంగా జరుగుతుందో వివరించండి. పాస్ పోర్టు సేవా కేంద్రాలు అందుబాటులోకి వచ్చాక పాస్ పోర్టు ప్రాసెసింగ్ అనేది చాలా సులువైంది. ఇదే తరహాలో రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల పనితీరు ఉంటుంది. అయితే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల విషయంలో కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రజలకు వాస్తవాలు వివరించే బాధ్యతను అధికారులు తీసుకోవాలి. రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల వల్ల కలిగే లాభాలను వివరించాలి. అలాగే డాక్యుమెంట్ రైటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. డాక్యుమెంట్ రైటర్ల ఉపాధికి ఇబ్బంది లేని విధంగా మార్గాలు చూపెడతాం. దీపం--2.0 పథక లబ్దిదారులకు ఇచ్చే సబ్సిడీని క్రమపద్దతిలో ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈ సబ్సిడీని నిర్ధారిత తేదీల్లో ఇచ్చే అంశాన్ని పరిశీలించాలి. ఈ అంశంపై పౌర సరఫరాల శాఖ--ఆర్థిక శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలి. దీనికి సంబంధించిన సాంకేతిక అంశాలను పరిశీలించి అమలు చేయాలి"అని సీఎం చంద్రబాబు ఆదేశించారు. జలధార పనులకు వీబీ జీ రామ్ జీ పనుల్ని అనుసంధానం చేయాలి. ప్రజాభిప్రాయాలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పని విధానం మార్చుకోవాలి. పరిపాలనా విధానాలను మెరుగుపరుచుకోవాలి. సమస్యలు ఉత్పన్నమయ్యాక చర్యలు తీసుకోవడంతోపాటు... ముందుగానే ఏయే సమస్యలు వస్తాయనే విషయాన్ని అంచనా వేసి.. దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలి" అని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షలో సీఎస్ సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆక్వా కల్చర్ రంగాన్ని ఆదుకోండి

-మొదటిపేజీ తరువాయి

లేఖలో పేర్కొన్నారు. ఈక్వెడార్ నుంచి పెరిగిన రొయ్యల ఉత్పత్తి, ఎగుమతుల వల్ల అంతర్జాతీయ మార్కెట్లలో దేశీయ ఉత్పత్తులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అమెరికా, చైనా , యూరోప్ లాంటి ప్రధాన మార్కెట్లలో భారతీయ రొయ్యల ఎగుమతులు తీవ్ర పోటీని ఎదుర్కుంటున్నాయని సీఎం తన లేఖలో వివరించారు. జన్యుమార్పిడి చేసిన సోయాబీన్‌ను వ్యవసాయానికి, విత్తన ఉత్పత్తికి వినియోగించే అవకాశం లేదని తద్వారా జీవ వైవిధ్యానికి దేశీయ వంగడాలకు ముప్పు లేదని సీఎం వివరించారు. ప్రభుత్వం సోయాబీన్ మీల్ దిగుమతికి అనుమతి ఇస్తే రొయ్యల మేత పరిశ్రమకు నాణ్యమైన ముడిసరుకు అందుబాటులోకి వస్తుందని సీఎం స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ లోని అక్వా కల్చర్ రంగాన్ని కాపాడేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పీయుష్ గోయల్ కు ముఖ్యమంత్రి లేఖ రాశారు. ఈక్వెడార్ నుంచి అమెరికా, చైనా, యూరోప్ లాంటి దేశాలకు ఎగుమతులు పెరగటంతో అంతర్జాతీయ మార్కెట్లో రొయ్యల ధరలు గణనీయంగా పడిపోయాయని తెలిపారు. దేశంలో ఫిష్ మీల్ లభ్యతను క్రమబద్ధీకరించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర వాణిజ్య మంత్రిని, అదేవిధంగా జీఎం సోయాబీన్ మీల్ దిగుమతికి కూడా అనుమతి కేంద్రమంత్రిని కోరారు.

## ఏపీ యువతకు టూరిజం గైడ్స్‌గా అవకాశాలు

-మొదటిపేజీ తరువాయి

కల్పించిందని.. అందులో భాగంగా పర్యాటక రంగంలోని 20 కీలక విభాగాలలో 10,000 మంది యువతకు టూరిజం అండ్ హాస్పిటాలిటీ స్కిల్ కౌన్సిల్ వంటి సంస్థల ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ అందించాలని నిర్ణయించిన అంశాన్ని గుర్తుచేశారు. ఈ అంశాన్ని దష్టిలో ఉంచుకొని ఆల్ ఇండియా టూరిజం గైడ్స్ ఫెడరేషన్ సహకారంతో ఎక్కువ మంది ఆంధ్రప్రదేశ్ యువతకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందించి వారిని ప్రొఫెషనల్ టూర్ గైడ్స్‌గా తీర్చిదిద్దాలని మంత్రి దుర్గేష్ ఆయనను కోరారు. తద్వారా స్థానిక యువతకు స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పర్యాటకులు తమ పర్యటనల్లో వ్యక్తిగత గైడ్స్ కావాలని కోరుకుంటే ఈ శిక్షణ పొందిన యువత ఎంతగానో దోహదపడతారని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో పర్యాటక రంగం ద్వారా రాష్ట్రంలోయువతకు భారీగా ఉపాధి అవకాశాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కందుల దుర్గేష్ పునరుద్ఘాటించారు. పర్యటనలో మంత్రి దుర్గేష్ తో పాటు ఏపీ పర్యాటక స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ ఉన్నారు.

## 'తల్లీ--బిడ్డ ఎక్స్‌ప్రెస్'కు 500 కొత్తవాహనాలు

-మొదటిపేజీ తరువాయి

భద్రతా ప్రమాణాలు, తల్లి--శిశువులకు కల్పించిన ప్రత్యేక సౌకర్యాలు, వాహనాలపై రూపొందించిన బ్రాండింగ్ నమూనాలను ముఖ్యమంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలకు ఈ సేవలపై స్పష్టమైన అవగాహన కలిగేలా, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన బ్రాండింగ్ డిజైన్లకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన బాలింతలు, వారి నవజాత శిశువులు, సహాయకులను ఉచితంగా వారి ఇళ్లకు చేర్చడంతో పాటు అధిక ప్రమాద గర్భిణులు, తీవ్ర రక్తహీనతతో బాధపడే గర్భిణులకు వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రులకు వచ్చే గర్భిణులకు ఈ వాహనాలతో రవాణా సేవలు అందించనున్నారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్రవ్యాప్తంగా 500 ప్రత్యేక వాహనాలను వినియోగించనున్నారు. ప్రతి సంవత్సరం సుమారు 2.75 లక్షల మంది బాలింతలు ఈ సేవల ద్వారా ప్రయోజనం పొందనున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య--కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి వీరపాండ్యన్, ఆ శాఖ ఉన్నతాధికారులు, జాతీయ ఆరోగ్య మిషన్ అధికారులు పాల్గొన్నారు.

## దోబూచులాడుతున్న వరుణుడు

**విజయవాడ :** వరుణుడు దోబూచులాడుతున్నాడు. అప్పుడప్పుడూ వర్షాలు కురుస్తున్నా కూడా సాధారణం కంటే అతి తక్కువ వర్షపాతం నమోదైంది. ఏపీలో జూలై నెలలో 35 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లు భారత వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఐదు జిల్లాలు మినహా మిగతా అన్ని జిల్లాలలో లోటు వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. మరోవైపు ఎల్ నినో కారణంగా దేశంలోని అనేక ప్రాంతాలలో తక్కువ వర్షపాతం నమోదౌతుందని ఐఎండీ అధికారులు వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరుణుడు దోబూచులాడుతున్నాడు. దీంతో ఏపీలో లోటు వర్షపాతం 35 శాతానికి పెరిగింది. రాష్ట్రంలోని మొత్తం 28 జిల్లాలలో దాదాపు 20 జిల్లాలలో తక్కువ లేదా అత్యల్ప వర్షపాతం నమోదైనట్లు భారత వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. జూన్ 1 నుంచి జూలై 17 మధ్య సాధారణ వర్షపాతం 162.6 మి.మీ. కాగా, రాష్ట్రంలో 106.3 మి.మీ. వర్షపాతం మాత్రమే నమోదైనట్లు ఐఎండీ తెలిపింది. కోస్తాంధ్ర ప్రాంతంలోని గుంటూరు, పల్నాడు, విజయనగరం జిల్లాలు.. అలాగే రాయలసీమ ప్రాంతంలోని అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలలో సాధారణం లేదా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలోని ఈ జిల్లాలు మినహా, మిగిలిన జిల్లాలలో తక్కువ లేదా భారీ లోటు వర్షపాతాన్ని నమోదు చేసినట్లు ఐఎండీ వెల్లడించింది.పశ్చిమ గోదావరి, అన్నమయ్య, యానాం జిల్లాల్లో 60 శాతం లోటు వర్షపాతం నమోదు కాగా.. అల్లూరి సీతారామ రాజు జిల్లాలో 50 శాతం కంటే ఎక్కువ లోటు నమోదైంది. అలాగే తిరుపతి, కడప, బాపట్ల, తూర్పు గోదావరి, పార్వతీపురం మన్యం, ప్రకాశం జిల్లాల్లో 40 శాతం కంటే ఎక్కువ వర్షపాత లోటు నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో, అనంతపురం జిల్లాలో మాత్రమే సాధారణ స్థాయికి సమానమైన 95.7 మి.మీ వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో జూన్ 1 నుంచి జూలై 17 వరకు సాధారణ వర్షపాతం 192.7 మిల్లీమీటర్లతో పోలిస్తే 35 శాతం లోటుతో 126 మి.మీ వర్షపాతం నమోదైనట్లు వెల్లడించారు. రాయలసీమకు సంబంధించి సాధారణంగా కురవాల్సిన 119.9 మి.మీ వర్షపాతానికి బదులుగా 83.3 మి.మీ వర్షపాతం నమోదైందని.. ఇది 31 శాతం లోటని ఐఎండీ తెలిపింది.మరోవైపు జూలైలో రుతుపవనాల వేగం మందగించడంతో.. గత వారం రోజులుగా కొన్ని ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు 38 డిగ్రీల సెల్సియస్ నుంచి 40 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

# విద్యా రంగంలో చారిత్రాత్మక మార్పులు.

- పాఠశాలల నుంచి ఇంటర్ కాలేజీల వరకు సంక్షేమ పథకాలు అమలు.
- షైనింగ్ స్టార్స్ సన్మాన కార్యక్రమం విద్యార్థుల ప్రతిభకు గుర్తింపు.
- జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర.











**అనకాపల్లి, పెన్ సత్తా, జూలై 20:** ఆంధ్రప్రదేశ్ విద్యారంగాన్ని దేశం లోనే అత్యుత్తమంగా నిలబెట్టాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా "షైనింగ్ స్టార్స్" సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. సోమవారం ఉదయం స్థానిక పెంటకోట కన్వెన్షన్ లో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ - 2026" కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, సుందరపు విజయ్ కుమార్ లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రతిభ చూపిన విద్యార్థులను ఐడెంటి ఫై చేసి, వారిని సన్మానించడం ద్వారా మరింత మంది విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా "షైనింగ్ స్టార్స్" సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌ను ఒక అగ్రగామి నాలెడ్జ్ స్టేట్ (జ్ఞాన రాష్ట్రం)గా తీర్చిదిద్దాలని, మారుతున్న సాంకేతిక వనరులను అందుపుచ్చుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు, అవార్డులు అందించేందుకు ప్రభుత్వం రూ.8.5 కోట్లు కేటాయించిందన్నారు. 10 వ తరగతి విద్యార్థులు 4,344 మంది, ఇంటర్మీడియట్ విద్యార్థులు 9,950 మంది ఎంపికైనట్లు తెలిపారు.

అనకాపల్లి జిల్లాలో 10 వ తరగతికి సంబంధించి 154 మంది విద్యార్థులను 'షైనింగ్ స్టార్స్'గా ఎంపిక చేయగా, అందులో 115 మంది అమ్మాయిలే ఉండటం మహిళా సాధికారతకు ఒక నిదర్శనం అన్నారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివిన విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారని, అందుకే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను రెసిడెన్షియల్ స్థాయికి తీర్చిదిద్దాలనేది ముఖ్యమంత్రి లక్ష్యంగా తెలిపారు.

జిల్లాలో ఇంటర్మీడియట్ 'షైనింగ్ స్టార్స్' అవార్డుకు 34 మంది అర్హత సాధించగా, అందులో 31 మంది అమ్మాయిలే నిలిచారన్నారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ 10,728 మంది పరీక్షలకు హాజరవ్వగా, 9,912 మంది (86%) ఉత్తీర్ణులై రాష్ట్రం లోనే 2 వ స్థానంలో అనకాపల్లి జిల్లా నిలిచిందని. ఇంటర్ సెకండ్ ఇయర్ లో 10,193 మంది హాజరవ్వగా, 9,892 మంది (97%) ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలోనే 1వ స్థానం సాధించి అనకాపల్లి జిల్లా రికార్డు సృష్టించిందని ఆనందం వ్యక్తం చేశారు. గతంలో ఒక ఇంట్లో ఒక్కరికే ఇచ్చే పరిమితిని తొలగించి, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి 'తల్లికి వందనం' అందిస్తున్నాం. దీని ద్వారా దాదాపు 83 లక్షల మంది పిల్లలకు గాను, 48 లక్షల మంది తల్లుల ఖాతాల్లో లబ్ధి చేకూరనుందని అన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం'ను కేవలం పాఠశాలలకే పరిమితం చేయకుండా, ప్రభుత్వ ఇంటర్మీడియట్ కాలేజీల్లో కూడా అమలు చేస్తున్నామని, అత్యంత నాణ్యమైన, సంతులిత పోషకాహారాన్ని విద్యార్థులకు అందిస్తున్నాం. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలనే లక్ష్యంతో, అన్ని న్యాయపర మైన అడ్డంకులను అధిగమించి 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ద్వారా టీచర్ల భర్తీ ప్రక్రియను చేపడుతున్నాం. రాబోయే రోజుల్లో మరిన్ని ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. ?బడుల పనితీరు, మౌలిక వసతుల పర్యవేక్షణ కోసం పేరెంట్స్ కమిటీలు (తల్లిదండ్రుల కమిటీలు) మరియు క్రమం తప్పకుండా టీచర్స్-పేరెంట్స్ మీటింగ్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి బహుముఖ వ్యూహంతో అడుగులు వేస్తోందని తెలిపారు. 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు తదుపరి ఉన్నత చదువులపై సరైన ప్రణాళికతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. మన రాష్ట్ర విద్యార్థులు ప్రపంచం లోనే తమ ప్రతిభతో అత్యుత్తమ విజయాలు సాధిస్తున్నారని, మట్టిలోని మాణిక్యాల వంటి వారి ప్రతిభను బయటకు తీయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. శాసనసభ స్పీకర్ చింతకాయలపాత్రుడు మాట్లాడుతూ

విద్యావ్యవస్థలో సంస్కరణలు, ప్రతిభావంతు లైన విద్యార్థులకు ఆత్మీయ ప్రోత్సాహం అన్నారు. శ్రద్ధగా చదివిస్తే మన పిల్లలు సాధించలేనిది ఏదీ లేదు.

విద్యాబోధన, విద్యావ్యవస్థ బలోపేతమే లక్ష్యంగా ప్రభుత్వం కీలక ముందడుగు వేస్తోందని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని స్పష్టం చేశారు. ప్రతిభారత్న పురస్కారాలు, అవార్డులు అందుకున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేసారు. విద్యార్థుల చదువు విషయంలో కేవలం ఉపాధ్యాయులే కాకుండా, తల్లిదండ్రులు కూడా పూర్తి బాధ్యత వహించాలని, పిల్లల పురోగతిని ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యా వ్యవస్థను రూపాంతరం చెందించేందుకు లోతుగా అధ్యయనం చేస్తూ, ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య, విజ్ఞానం అందాలనే ఆశయంతో ప్రభుత్వం ముందుకుసాగుతోందని అన్నారు.

నర్సీపట్నం నియోజకవర్గానికి చెందిన విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో 98% నుండి 99% వరకు ఉత్తీర్ణత సాధించి అత్యుత్తమ మార్కులతో అద్భుత ప్రతిభ కనబరచడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ విద్యార్థుల సామర్థ్యాన్ని వెలికితీసేందుకే పరీక్షలు అన్నారు. జిల్లా లో బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. విద్యార్థులు తమ కలలను నెరవేర్చుకునేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అండగా నిలవాలన్నారు. విద్యార్థులకు తమలోని సామర్థ్యాన్ని, శక్తినీ గుర్తించి సమాజానికి నిరూపించుకోవడానికి పరీక్షలు ఒక మంచి అవకాశమని వ్యక్తం చేస్తూ, ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో విద్యా వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భాగస్వామ్యంతో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో రాష్ట్ర విద్యాశాఖను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. షైనింగ్ స్టార్స్ వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల లోని దాగివున్న ప్రతిభను వెలికితీసి, వారిని పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తూ రాష్ట్రానికి, దేశానికి కీర్తిప్రతిష్టలు తెచ్చేలా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. చివరగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు రూ 20,000 చెక్కు, మెడల్, సర్టిఫికెట్ బహుకరించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆయేషా, డీఈవో అప్పారావు నాయుడు,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఆలయాల నూతన ధర్మకర్తల కమిటీల ప్రమాణ స్వీకారోత్సవాలు.

- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్.




**విశాఖపట్నం, పెన్ సత్తా, జులై 20:** దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సమక్షంలో చెంగల రావు పేట, కోదండ సీతారామాలయం నూతన ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం, అలాగే ఏవిఎన్ కళాశాల, మెయిన్ రోడ్ విఘ్నేశ్వరాలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం

కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో నూతన ధర్మకర్తలు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ "దేవుని సన్నిధిలో సేవ చేసే అవకాశం లభించడం ఎంతో గొప్ప వరం. ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా సమాజానికి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు. ప్రతి ఒక్కరూ సేవాభావంతో ఆలయ అభివృద్ధికి కృషి చేసి భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కట్టుబడి ఉండాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవోలు, ధర్మకర్తల కమిటీ సభ్యులు, ఆలయ పెద్దలు, కుటుంబ సభ్యులు, బంధువులు, కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియ పై బిఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలి.

- అర్హులైన ఏ ఒక్కరూ ఓటు కోల్పోకుండా చూడాలి.
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దిశా నిర్దేశం.



**కొత్తపేట, పెన్ సత్తా, జులై 20:**ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ముగింపు దశకు చేరుకుంటున్నందున, అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటరు జాబితాలో ఉండేలా, నకిలీ ఓట్ల తొలగింపు విషయంలో బిఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దిశా నిర్దేశం చేశారు. రావులపాలెం లోని శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపంలో ఆత్రేయపురం, రావులపాలెం పార్టీ నాయకులు, బిఎల్ఏ లతో సర్ పై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్ ప్రక్రియలో భాగంగా ఇప్పటివరకు మృతుల ఓట్లు, శాశ్వత వలసదారుల ఓట్లు, గుర్తుతెలియని (అన్ ఐడెంటిఫైడ్) ఓట్లకు సంబంధించి జాబితాలను సమగ్రంగా పరిశీలించి అర్హులైన ఏ ఒక్కరూ ఓటును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత బిఎల్ఏలపై ఉందన్నారు. నేటి నుంచి అందరూ ఈ అంశాల పై దృష్టి సారించాలన్నారు.

# మహిళల జోలికొస్తే ఎవ్వరినీ ఉపేక్షించం.

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత హెచ్చరిక.
- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులదే విజయం.
- వైసీపీని ప్రజలు మరిచిపోయారు...ఆ పార్టీకి ఛాన్సే లేదు.
- అధికారంలో ఉన్నప్పుడు జగన్ కు ఎవ్వరినీ పట్టించు కోలేదు మంత్రి సవిత.
- పెనుకొండలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి.

**పెనుకొండ, పెన్ సత్తా, జులై 20:** మహిళల జోలికొస్తే ఏ పార్టీ వారైనా, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, కఠినంగా శిక్షిస్తామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హెచ్చరించారు. మహిళల రక్షణే కూటమి ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యత అని స్పష్టంచేశారు. గత వైసీపీ పాలనలో మహిళలు, బడుగు, బలహీన వర్గాల పై వందలాది దాడులు జరిగాయని, ఆనాటి దాష్టీకాల పై అప్పటి రాష్ట్రపతికి పుస్తక రూపంలో టీడీపీ ఫిర్యాదు చేసిందని మంత్రి సవిత గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులదే విజయమని, వైసీపీని ప్రజలు పట్టించుకోవడ లేదని, ఆ పార్టీ ఉనికే లేదని స్పష్టంచేశారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణంలో సోమవారం నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలను మంత్రి చేశారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాటి నుంచి పెనుకొండ నియోజక వర్గంలో పలు అభివృద్ధి పనులు చేపడుతూ వస్తున్నామన్నారు. సీఎస్ఆర్ నిధులతో ఆసుపత్రులు, అంగన్‌వాడీ భవనాలు, ఆర్వో ప్లాంట్లు, తాగునీటి ట్యాంకులు నిర్మిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా కియా అందజేసిన రూ.60 లక్షల సీఎస్ఆర్ నిధులతో నారాయణమ్మ కాలనీ, దగ్గాపేటలో రూ.60 లక్షల తో రెండు అంగన్‌వాడీ భవనాలు నిర్మాణం కోసం భూమిపూజ చేశారు. రూ.78 లక్షలతో నారాయణమ్మ కాలనీలో నిర్మించ బోయే సీసీ రోడ్లు, కాలువలకి భూమిపూజ చేశారు.. ఉప్పరవాడలో రూ.30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్ కాలువలను కూడా ప్రారంభించారు. గత అయిదేళ్ల వైసీపీ పాలనలో చేపట్టని అభివృద్ధి, సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో అమలు చేశామని మంత్రి సవిత తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజల్లో సానుకూల దృక్పథం ఉందన్నారు. ప్రజాభీష్టాన్ని నెరవేర్చేలా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం తథ్యమని ధీమా వ్యక్తంచేశారు. వైసీపీని ప్రజలు పట్టించుకోవడం లేదని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి ఛాన్సే లేదని స్పష్టం చేశారు. రప్పా రప్పా అంటూ ఉనికి కోసం వైసీపీ శ్రేణులను జగన్ రెచ్చగొడుతున్నారని, వాళ్లెన్నిచిల్లర రాజకీయాలు చేసిన ప్రజలు పట్టించుకోరని మంత్రి సవిత తెలిపారు.

మహిళల జోలికొస్తే సహించేది లేదు...

సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం మహిళా క్షేమమేనని మంత్రి సవిత స్పష్టంచేశారు. మహిళలు జోలికొస్తే ఏ పార్టీ వారైనా, ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, కఠినంగా శిక్షిస్తామని స్పష్టంచేశారు. అయిదేళ్ల వైసీపీ పాలనలో మహిళలు, బడుగు, బలహీన వర్గాల పట్ల ఎన్నో దాడులు, దౌర్జన్యాలు జరిగాయన్నారు. ఆనాటి వైసీపీ దాష్టీకాల పై అప్పటి రాష్ట్రపతికి టీడీపీ పుస్తక రూపంలో అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ఏ వర్గ ప్రజలూ జగన్ కు గుర్తుకు రాలేదన్నారు.







## ఫార్మా వరుస ప్రమాదాల పై సమగ్ర విచారణ చేయాలి.



**పరవాడ, పెన్ సత్తా, జులై 20:** ఫార్మా వరుస ప్రమాదాల పై సమగ్ర విచారణ చేయాలి అని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు గౌరవ అధ్యక్షులు గనిశెట్టి జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. పరవాడ ఫార్మా సిటీలో జులై 15 దక్షిణ ఎనర్జీ, జూన్ 12 న టొరంటో, 13 న లోహిత్ ఫార్మా, జులై 14 న శ్రీ సాయి చందన ఫార్మా, జులై 18 న విష్ణు కెమికల్స్ జరిగిన ప్రమాదాల పై సమగ్ర విచారణ చేసి చర్యలు చేపట్టాలని కోరుతూ ఫార్మా సిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీ కి ఫిర్యాదు కాపీని అందజేశారు. వరస ప్రమాదాలతో కార్మికుల భయాందోళన గురవుతున్నారని భద్రతా ప్రమాణాలు అమలకు చర్యలు చేపట్టాలని, ఫార్మా పరిశ్రమంలో భద్రత ఆడిట్ నిర్వహించాలని కోరారు.

# న్యాయస్థానం ఆదేశాల ప్రకారం కోర్టు ఆవరణ లో యార్లగడ్డ.



**గన్నవరం, పెన్ సత్తా, జులై 20:**న్యాయస్థానం విధించిన షరతుల మేరకు అమెరికా పర్యటన అనంతరం మచిలీపట్నం కోర్టుకు హాజరు కావాల్సి ఉండటంతో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు మచిలీపట్నం కోర్టుకు హాజరయ్యారు. గత ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు ధోరణితో నమోదు చేసిన అక్రమ కేసుల విచారణలో భాగంగా, న్యాయస్థానం విధించిన షరతుల మేరకు అమెరికా పర్యటన అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు సోమవారం స్వయంగా కోర్టుకు వచ్చారు.

ప్రజల ఆశీర్వాదం, నిజాయితీ, ధర్మం తనకు అండగా ఉన్నాయనే విశ్వాసంతో రాజకీయ కక్షసాధింపు కేసులను ఎదుర్కొంటూ ప్రజాసేవలో మరింత అంకితభావంతో ముందుకు సాగుతామని యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు.ం

## అనకాపల్లి సమగ్ర అభివృద్ధి పై జీవీఎంసీ అధికారులతో సమీక్ష



**అనకాపల్లి, పెన్ సత్తా, జులై 20:**మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, జీవీఎంసీ చీఫ్ ఇంజినీర్ సత్యనారాయణ, ఇతర ఉన్నతాధికారులతో అనకాపల్లి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అనకాపల్లి సమగ్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాల పై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా అనకాపల్లి పరిధిలో కొప్పాక, వాటర్ హెడ్ వాటర్ వర్క్స్ వద్ద సుమారు 5 కోట్ల నిధులతో సంప్ కం పంప్ హౌస్ శంకుస్థాపన కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. దీని ద్వారా అనకాపల్లి పట్టణానికి రోజుకు 500 గ్యాలన్ల సామర్థ్యంతో తాగునీటి సరఫరా, జరుగుతున్న తెలియజేశారు.
వల్లూరు రాజుపాలెం గ్రామాల్లో తాగునీటి, రోడ్లు సమస్యల పరిష్కారం,
ప్రజా పనులకు ప్రాధాన్యత, రహదారుల అభివృద్ధి, ఏపీఐఐసీ జోన్‌కు నీటి సరఫరా, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలను సమీక్షించారు.

అలాగే ముఖ్య మైన ప్రతిపాదనలుగా డ్రైనేజీ వ్యవస్థ, రహదారులు, తాగునీరు, వీధి దీపాల నాలుగు అంశాల పై సమగ్ర చర్చ, రింగ్ రోడ్ సైకిల్ ట్రాక్ అభివృద్ధి, జిల్లా కేంద్రంగా అనకాపల్లి అభివృద్ధి, నగర సుందరీకరణ, పార్కుల అభివృద్ధి పై చర్చించారు. వైజాగ్--అనకాపల్లి రింగ్ రోడ్ పార్క్ అభివృద్ధి సుందరీకరణ, వివిధ ప్రాంతాల్లో బ్యూటిఫికేషన్ కార్యక్రమాలు, ఫ్రూట్ మార్కెట్ అభివృద్ధి తద్వారా రెవెన్యూ జనరేషన్ పెంపు, తక్కువ పెట్టుబడితో అధిక స్థాయిలో సుందరీకరణ చేపట్టే ప్రణాళికల పై అధికారులకు ఎమ్మెల్యే వెల్లడించారు.

అనకాపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దేందుకు అవసర మైన ప్రణాళికలను వేగంగా అమలు చేయాలని కొణతాల రామకృష్ణ అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో జీవీఎంసీ ఎస్ఈ (ప్రాజెక్ట్స్) ఏడుకొండలు, జీవీఎంసీ అనకాపల్లి జోన్ ఎస్ఈ శ్రీనివాసరావు, ఈఈ (వాటర్ సప్లై) శేఖర్, ఈఈ గోపాలకృష్ణ, జోనల్ కమిషనర్ (జీసీఎంసీ) చక్రవర్తి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఇస్కాన్ ఆధ్వర్యంలో వైభవంగా జగన్నాథ రథయాత్ర మహోత్సవం.

- జగన్నాథ రథయాత్ర మహోత్సవంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్.
- బూడిద గుమ్మడికాయతో దిష్టి తీసి జెండా ఊపి రథయాత్రను ప్రారంభించిన మంత్రి.
- ఇస్కాన్ సేవలు భారతీయ సంస్కృతికి ప్రతిబింబం -- మంత్రి సత్యకుమార్.
- ఎల్ నినో ప్రభావం తగ్గి సమృద్ధిగా వర్షాలు కురవాలని జగన్నాథుని వేడుకున్న మంత్రి సత్యకుమార్ యాదవ్







**ధర్మవరం, పెన్ సత్తా, జూలై 20:** ధర్మవరం ఇస్కాన్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించిన జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవం ఆధ్యాత్మిక వైభవంతో సాగింది. ధర్మవరం పట్టణం లోని ఆర్టీసీ బస్టాండ్ నుండి బలిజ కళ్యాణ మండపం వరకు నిర్వహించిన ఈ మహోత్సవంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య, శాఖా మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగన్నాథ స్వామి, బలరాముడు, సుభద్రాదేవి ఉత్సవ విగ్రహాలను సుందరంగా అలంకరించి రథం పై ప్రతిష్ఠించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ సంప్రదాయబద్ధంగా బూడిద గుమ్మడికాయతో దిష్టి తీసి, జండా ఊపి జగన్నాథ రథయాత్రకు ఘనంగా శ్రీకారం చుట్టారు. అనంతరం భక్తులతో కలిసి స్వామివారి రథాన్ని లాగుతూ భక్తి భావాన్ని చాటిచెప్పారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా ధర్మవరంలో జగన్నాథ రథోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయం. జగన్నాథ స్వామి ఆశీస్సులు ధర్మవరం నియోజకవర్గ ప్రజలందరి పై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను. ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని, పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని జగన్నాథ స్వామిని ప్రార్థిస్తున్నాను అన్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షపాతం అస్థిరంగా ఉండే పరిస్థితులు ఏర్పడి, సాగునీరు, తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్న నేపథ్యంలో జగన్నాథ స్వామి ఆశీస్సులతో ప్రకృతి అనుకూలించి సమృద్ధిగా వర్షాలు కురవాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఇస్కాన్ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా ఆధ్యాత్మిక చైతన్యాన్ని విస్తరించడంతో పాటు, అన్నదాన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయక చర్యలు చేపడుతూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు. మానవ సేవే మాధవ సేవ అనే భావనతో సేవలందిస్తున్న ఇస్కాన్ సంస్థ నిర్వాహకులకు ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ధర్మవరంలో ఇస్కాన్ సేవలు విశేషం 2013 సంవత్సరం నుంచి ధర్మవరం ఇస్కాన్ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ భగవద్గీత ప్రచారం, భక్తి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తోంది. 2018 నుంచి జగన్నాథ--బలదేవ--సుభద్ర విగ్రహాల ప్రతిష్ఠతో నిత్యపూజలు నిర్వహిస్తోంది. 2023 నుంచి ధర్మవరంలో స్థలాన్ని శంకుస్థాపన చేసి శాశ్వత ఆలయ నిర్మాణ దిశగా అడుగులు వేస్తుండగా, 2026 నాటికి ఈ రథయాత్ర ఐదో ఏడాదిలోకి ప్రవేశించడం విశేషం. ప్రస్తుతం ఆలయ ఇన్‌చార్జిగా శ్రీకృష్ణ మాధవదాస్ సేవలందిస్తున్నారు. ఈ మహోత్సవంలో ఇస్కాన్ ప్రతినిధులు, వివిధ హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జగన్నాథ స్వామి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం మొత్తం భక్తిరసంతో, హరినామ సంకీర్తనలతో, ఆధ్యాత్మిక ఉత్సాహంతో కొనసాగింది.

# చంద్రబాబు వల్లే రాయలసీమలో జలకళ మంత్రి సవిత.







- రాయలసీమకు కృష్ణా జలాలు తీసుకొచ్చిన ఘనత టీడీపీ దే.
- అటు కుప్పానికి, ఇటు మడకశిరకు కృష్ణా జలాలు ఇచ్చింది చంద్రబాబే.
- సీమ సాగునీటి ప్రాజెక్టులకు వేల కోట్లు వెచ్చిస్తున్నాం.
- పోలవరం పూర్తయితే సీమలో ప్రతి ఎకరాకూ నీరందిస్తాం.
- రాయలసీమలో పారిశ్రామికీకరణ చంద్రబాబు చలవే.
- 5 ఏళ్లలో సీమకు జగన్ చేసిందేమీ లేదు.
- కూటమి పాలన పై, వైసీపీ పాలన పై చర్చకు సిద్ధమా..? మంత్రి సవిత సవాల్

**పుట్టపర్తి, పెన్ సత్తా, జులై 20:** రాయలసీమను పారిశ్రామిక హబ్ గా, హార్టీకల్చర్ హబ్ గా సీఎం చంద్రబాబు నాయుడు తీర్చిదిద్దుతున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. కృష్ణా జలాలను రాయలసీమకు తీసుకొచ్చి రతనాల సీమగా అభివృద్ధి చేస్తున్న ఘనత సీఎం చంద్రబాబు దేనన్నారు. అయిదేళ్ల వైసీపీ పాలనలో గాల్లో వచ్చి సినిమా సెట్టింగ్ లు వేసి, కొబ్బరికాయలు కొట్టి హడావుడి తప్ప రాయలసీమకు జగన్ చేసిందేమీ లేదని విమర్శించారు. దోపిడీకి కేరాఫ్ అడ్రస్ వైసీపీ అని మండి పడ్డారు. రెండేళ్ల కూటమి పాలన, అయిదేళ్ల వైసీపీ పాలన పై చర్చకు సిద్ధమా..? అని ఆ పార్టీ నేతలకు మంత్రి సవిత సవాల్ విసిరారు. పుట్టపర్తిలో బుక్కపట్నం చెరువును ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజు, పల్లె సింధూ రెడ్డి, పరిటాల శ్రీరామ్ ఇతర కూటమి నేతలు, కార్యకర్తలతో కలిసి మంత్రి సవిత సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రపంచమంతా ఎల్ నినో ప్రభావంతో విలవిలలాడుతుంటే రాయలసీమలో చెరువులు, ఇతర నదులు జలకళతో కళకళలాడుతున్నాయని, దానికి కారణంగా సీఎం చంద్రబాబేనని అన్నారు. అటు కుప్పం, ఇటు మడకశిర వరకూ కృష్ణా జలాలను తీసుకొచ్చిన ఘనత సీఎం చంద్రబాబు దేనన్నారు. రూ.లక్ష కోట్లతో రాయలసీమను హార్టీ కల్చర్ హబ్ గా తీర్చిదిద్దు తున్నారన్నారు. రాయలసీమ లోని అన్ని జిల్లాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో జిల్లాను ఒక్కో రంగంలో అభివృద్ధి చేస్తున్నారన్నారు. తిరుపతిలో రాయల్ ఇన్ ఫీల్డ్ పరిశ్రమను తీసుకొచ్చారన్నారు. కర్నూలును డ్రోన్ హబ్ అభివృద్ధి చేస్తూనే, జొన్నగిరి స్వర్ణగిరిగా మార్చుతున్నారన్నారు. కడపలో స్టీల్ ప్లాంట్ తో దాల్మియా సిమ్మెంట్ పరిశ్రమను విస్తరిస్తున్నారన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో ఇప్పటికే కియా కార్ల పరిశ్రమను తీసుకొచ్చిన సీఎం చంద్రబాబు పుట్టపర్తిలో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమను నెలకొల్పారన్నారు. పోలవరంతో రాయలసీమలో ప్రతి ఎకరాకూ నీరు.

రాయలసీమ ప్రాంతానికి మొట్ట మొదటిసారిగా అన్న ఎన్టీఆర్ తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలు తీసుకొచ్చారని మంత్రి సవిత గుర్తు చేశారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే, రాయలసీమ లోని చివరి ఎకరాకు కూడా సాగునీరందుతుందని మంత్రి సవిత తెలిపారు. పులివెందులకు కూడా సాగు, తాగు నీరందించిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. రాయలసీమ ప్రాంత ముద్దు బిడ్డగా ఈ ప్రాంత అభివృద్ధి సీఎం చంద్రబాబు నాయుడు రేయింబవళ్లు కృషి చేస్తున్నారని కొనియాడారు. గత ఐదేళ్లు జగన్ చేసిందేమీ లేదు?. అయిదేళ్ల జగన్ పాలనలో రాయలసీమకు చేసిందేమీ లేదని మంత్రి సవిత మండి పడ్డారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను గాలికొదిలేశారన్నారు. సినిమా సెట్టింగ్ లతో కొబ్బరికాయలు కొట్టి హడావుడి చేస్తూ కాలం వెళ్లదీశారన్నారు. ఆనాడు జగన్ అసమర్థతను వైసీపీ నాయకులు, ఎమ్మెల్యేలు ఎందుకు ప్రశ్నించలేకపోయారని నిలదీశారు. దోపిడీకి కేరాఫ్ అడ్రస్ వైసీపీ అని తీవ్రంగా మండి పడ్డారు. రెండేళ్ల కూటమి పాలన, అయిదేళ్ల వైసీపీ పాలన పై చర్చకు సిద్ధమా..? అని ఆ పార్టీ నేతలకు మంత్రి సవిత సవాల్ విసిరారు. అంతకు ముందు బుక్కపట్నం చెరువులో బోటులో మంత్రి సవిత ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత వెంట ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజు, పల్లె సింధూరెడ్డి, కూటమి నాయకులు పల్లె రఘునాథ్ రెడ్డి, పరిటాల శ్రీరామ్ ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టర్ డీకే బాలాజీ అధ్యక్షతన 43 వ నీటి పారుదల సలహా మండలి సమావేశం.





సమావేశంలో పాల్గొన్న యార్లగడ్డ వెంకట్రావు, వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణ ప్రసాద్.

**కృష్ణా, పెన్ సత్తా, జులై 20:** జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ డీకే బాలాజీ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ నిర్వహించిన 43 వ నీటి పారుదల సలహా మండలి (ఐఏబి) సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గన్నవరం నియోజకవర్గ రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పలు కీలక సూచనలు చేశారు. ఏలూరు కాలువ డిజైన్ డిశ్చార్జి 1,650 క్యూసెక్కులు ఉన్నప్పటికీ ప్రస్తుతం 800 క్యూసెక్కులు మాత్రమే విడుదల చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. దీంతో రామవరప్పాడు నుంచి పెరికీడు వరకు ఉన్న రైతులకు తూములు, రెగ్యులేటర్ల ద్వారా సాగునీరు సక్రమంగా అందడం లేదని పేర్కొన్నారు. రైతుల సాగు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏలూరు కాలువకు నిరంతరంగా 1,200 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని జలవనరుల శాఖ అధికారులను కోరారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో నీటి సంఘాల అధ్యక్షులు సమన్వయంతో వ్యవహరించి, ప్రతి కాలువ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నీటి పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. బుడమేరు వరదల నుంచి ఏలూరు కాలువను రక్షించేందుకు ఎనికేపాడు అండర్ టన్నెల్ సామర్థ్యాన్ని 5,000 క్యూసెక్కుల నుంచి 25,000 క్యూసెక్కులకు పెంచే ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపి, రూ.36 కోట్లు మంజూరు చేయడం హర్షణీయమని యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సాగునీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, తుమ్మల జగదీష్, కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్ జలవనరులు శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్దాం

- జిల్లా స్థాయి అధికారులతో 6వ సమీక్షా సమావేశం.
- డిఆర్సి సమావేశంలో జిల్లా ఇంచార్జి మంత్రి మంత్రి కొల్లు రవీంద్ర.

**అనకాపల్లి, పెన్ సత్తా, జూలై 20:** జిల్లాలో మంజూరు చేసిన రోడ్లను రాబోయే పదిహేను రోజుల్లో ప్రారంభించాలని, లేని యెడల సంబంధిత కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సమీక్షా కమిటీ (డి ఆర్ సి) సమావేశం జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షతన జరిగింది. ఇరిగేషన్, త్రాగు నీరు, రోడ్లు భవనాలు, జలజీవన్ మిషన్, పోలవరం ప్రాజెక్ట్ ఎడమ కాలువ పనులు, ఏపీఐఐసీ, పంచాయతీ రాజ్, డిజాస్టర్ మేనేజ్మెంట్, వ్యవసాయ శాఖ, మున్సిపాల్ శాఖల పై రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, బండారు సత్యన్నారాయణ మూర్తి, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్, కె.ఎస్.ఎన్.ఎస్.రాజు, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, వి ఎమ్ ఆర్ డి ఏ కమిషనర్ తేజ్ భరత్, జాయింట్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ లతో కలిసి ఇంచార్జి మంత్రి సమీక్ష నిర్వహించారు. సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ జిల్లాలో మంజూరు చేసిన రోడ్లను రాబోయే పదిహేను రోజుల్లో ప్రారంభించాలని, లేని యెడల సంబంధిత కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని అన్నారు. జిల్లాకు మంజూరైన అభివృద్ధి, నిర్మాణ పనులను నిర్దేశించిన సమయంలో పూర్తి చేసి, వినియోగం లోకి తీసురావాలన్నారు. జిల్లాను వ్యవసాయ రంగం తోపాటు పారిశ్రామికంగా కూడా అభివృద్ధి బాటలో నిలిపేవిధంగా నియోజకవర్గ స్థాయిలో పారిశ్రామిక ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. 6 వ జిల్లా సమీక్షా సమావేశం (డిఆర్సి) లో పలు శాఖలకు సంబంధించిన పెండింగ్ సమస్యలు, భవిష్యత్ కార్యాచరణ పై అధికారులు, ప్రజా ప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించడం జరిగిందన్నారు. ఆగస్టు 14 న ముఖ్యమంత్రి పర్యటన, కార్యక్రమాలు ఉన్నందున, దానికి సంబంధించిన అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లను పక్కాగా ప్లాన్ చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. చివరగా సమావేశంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఇతర శాఖల అధికారులందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ జిల్లాకు మంజూరైన అభివృద్ధి, నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసేబాధ్యత అధికారుల పై ఉందన్నారు. వివిధ శాఖల పరిధిలో ఇంకా పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటినీ తక్షణమే పరిష్కరించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాబోయే రోజుల్లో నీటిపారుదల శాఖ పరిధిలో ఎదురయ్యే సవాళ్లు, సమస్యల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని, విధుల్లో అలసత్వం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాధ్యతాయుతంగా వ్యవహరించి పనులను సమయానికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సమీష్టి కృషితో అభివృద్ధి పథంలో అనకాపల్లి జిల్లాను అన్నిరంగాల్లో ముందుంచేందుకు తాము శాయశక్తులా కృషి చేస్తామన్నారు. రైతాంగానికి మేలు జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పారిశ్రామికరంగ అభివృద్ధికి కూడా సమిష్టి కృషి చేస్తామన్నారు. పేదప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ముఖ్యంగా త్రాగునీరు, రోడ్లు, మౌలిక సదుపాయాలు వంటి సమస్యలను పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలన్నారు.



ఈ సమీక్షా సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యన్నారాయణ రావు, సీపీవో జి.రామారావు, అనకాపల్లి ఆర్డీఓ షేక్ అయేషా, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మన్లు, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశం అనంతరం జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర విలేకరులతో మీడియా సమావేశం నిర్వహించి ఆగస్టు 14 వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనకాపల్లిలో పోలవరం కాలువ వద్ద జలహారతి కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. రాంబిల్లి మండలం పంచదార్లలో జరుగుతున్న మైనింగ్ పై ఒక కమిటీ వేసి ఆ ప్రాంతాన్ని నో మైనింగ్ గా ప్రకటించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సమాన పనికి సమాన వేతనం కల్పించాలి.




## వ్యవసాయ కార్యాలయం వద్ద ఎంపీఈవోలు ధర్నా.

**అనకాపల్లి, పెన్ సత్తా, జులై 20:** రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ఎంపిఈఓ ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ వ్యవసాయ కార్యాలయం వద్ద ఎంపీఈవోలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిఈఓ ల యూనియన్ నాయకులు శ్రీను, సంతోష్, రాజా, ప్రశాంత మాట్లాడుతూ, గత 12 సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఎంపిఈఓ లకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు గౌరవ వేతనం పెంచాలని, పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని, ఇతర ఉద్యోగులతో సమాన హక్కులు, సంక్షేమ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. 12 సంవత్సరాలనుండి 12,000 గౌరవ వేతనం ఇస్తున్నారని వీరు ఆవేదన వ్యక్తం చేశారు. మా సమస్యలకు ప్రభుత్వం న్యాయం చేయాలి అని వీరు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఎంపిఈఓ లు పాల్గొన్నారు.

# అకాల మరణం చెందిన మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం.

- అండగా నిలిచిన 2005 పదవ తరగతి పూర్వ విద్యార్థులు.
- మిత్రుడికి ఘన నివాళులు..

**పరవాడ, పెన్ సత్తా, జులై 20:** ఇటీవల అకాల మరణం చెందిన పరవాడకు చెందిన ప్రముఖ బైక్ మెకానిక్, 2005 పదవ తరగతి పూర్వ విద్యార్థి అర్ .సురేష్ కుటుంబానికి వారి పాఠశాల మిత్రులు కొండంత అండగా నిలిచారు. సోమవారం జరిగిన సురేష్ పెద్దకర్మ కార్యక్రమంలో 2005 బ్యాచ్ మిత్రులందరూ పాల్గొని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని, తామంతా అండగా ఉంటామని భరోసానిచ్చారు. అనంతరం, మిత్రులందరూ కలిసి సేకరించిన ఆర్థిక సహాయాన్ని సురేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ సురేష్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాం. వారి కుటుంబానికి మా వంతు సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి. ఈ కార్యక్రమానికి స్పందించి ఆర్థిక సాయం



అందించిన ప్రతీ ఒక్క మిత్రుడికి హృదయపూర్వక ధన్యవాదాలు. ముున్ముందు కూడా మా మిత్రుల కలయికతో ఇలాంటి సామాజిక, సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహిస్తాం అని పేర్కొన్నారు

# దస్తావేజు లేఖరుల నిరవధిక సమ్మె

## సంఘీభావం తెలిపిన వైఎస్ఆర్ సీపీ
## నిలిచిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియ

**నక్కపల్లి పెన్ సత్తా,జూలై 20 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 396తో దస్తావేజు లేఖర్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని తక్షణమే జీవో నెంబర్ 396 ను రద్దు చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ డిమాండ్ చేశారు. రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన సేవలతో పాటు దస్తావేజుల తయారీ విధానాన్ని రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలకు అప్పగిస్తూ జీవో నెంబర్ 396 ను వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం పిలుపు మేరకు నక్కపల్లి దస్తావేజు లేఖరులు సోమవారం నుండి ఈనెల 31 వరకు నిరువదికంగా పెన్ డౌన్ నిరసన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా నక్కపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద లేకర్లు ఏర్పాటు చేసిన పెన్ డౌన్ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మేడేటి శంకర్, వైస్ ఎంపీపీ వెలగ ఈశ్వరరావు దస్తావేజులేఖరులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ కంపెనీలకు ధారధత్తం చేసి వీటిపై ఆధారపడిన ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేలా చేస్తున్నారని దుయ్యబట్టారు. తక్షణమే ఇటువంటి కార్యక్రమాలను విరమించుకోవాలన్నారు. అనంతరం స్థానిక సబ్ రిజిస్టర్ గోపికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి దస్తావేజులేఖరుల సంఘం అధ్యక్షులు దాతారం మురళీకృష్ణ గౌరవ అధ్యక్షులు కొంగర



చిన్న కృష్ణమూర్తి, సంఘ సభ్యులు బత్తుల శ్రీను, ఎన్వి రమణ, జి నూకరాజు, వెంకట్ తేజ ముద్దా బాబ్జి త్రినాథ్ లోవ రత్నం రాంబాబు బాబ్జి వెలగా ఉపేంద్ర లోకేష్ రమేష్ గోవిందు కన్నబాబు తదితరులు ఉన్నారు

# పినగాడి, వేపగుంట రోడ్డులో ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టండి పంచకర్ల



**పెందుర్తి, పెన్ సత్తా, జులై 20:** పినగాడి – వేపగుంట నిర్మాణ పనులను విఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, వి ఎం ఆర్ డి ఏ కమిషనర్ తేజ్ భరత్, వి ఎం ఆర్ డి ఏ అధికారులతో కలిసి పరిశీలించిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు. పినగాడి – వేపగుంట రోడ్డులో ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టండి.

పినగాడి రోడ్డు ఇరువైపులా ఉన్న వంకర, టింకర్లు ను తొలగించండి. జనసేన విశాఖ ఉమ్మడి రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు వేపగుంట– పినగాడి రోడ్డును పరిశీలించారు. విఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, విఎంఆర్డిఏ కమిషనర్ తేజ్ భరత్, వి ఎం ఆర్ డి ఏ చీఫ్ ఇంజనీర్ వినయ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధీర్, డిప్యూటీ ఇంజనీర్ శిరీష, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింధుజ తో ఆ రోడ్డును పరిశీలించిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పలు సూచనలు చేశారు. పెందుర్తి నియోజకవర్గంలో అత్యంత ప్రాధాన్యత గల వేపగుంట–పినగాడి రోడ్డును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎమ్మెల్యే రమేష్ బాబు జీవీఎంసీ, వి.ఎం.ఆర్.డి.ఏ ల నుండి నిధులు మంజూరు చేయించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. లక్ష్మీపురం సమీపం లోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుండి పినగాడి కూడలి వరకు వి ఎం ఆర్ డి ఏ నిధులతో రోడ్డు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అయితే ఇటీవల ఆ రోడ్డులో ప్రమాదాలు జరుగుతుండటం, ప్రజల నుండి వినతులు రావడంతో స్పందించిన ఎమ్మెల్యే రమేష్ బాబు. దీని పై వి.ఎం.ఆర్.డి.ఏ అధికారులను సంప్రదించి వారితో కలిసి రోడ్డు పనులను పరిశీలించారు. పలుచోట్ల రోడ్డు వంకర టింకరగా ఉండటం, అలాగే ఒకచోట డివైడర్ ఏర్పాటు చేయడం, కల్వర్టులు వద్ద రోడ్డును వెడల్పు చేయకుండా వదిలేయడం వంటి చర్యలతో ఆ రోడ్డులో ప్రయాణించే వందలాది మంది ప్రయాణికులు, ఎమ్మెల్యే రమేష్ బాబు కి వారు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో విఎంఆర్డిఏ చైర్మన్, కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులకు రోడ్డు నిర్మాణంలో లోపాలను వివరించారు. కల్వర్టుల వద్ద రోడ్డు విస్తరింప చేయాలని, వంకర టింకరలు పూర్తిగా తొలగించి సక్రమంగా రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని, రోడ్డు అంతటా సమానంగా డివైడర్ ఏర్పాటు చేయాలని వారికి సూచించారు. అభివృద్ధి పనులు ప్రచారం కోసం కాకుండా ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ బాబు వ్యాఖ్యానించారు. ఈ రోడ్డులో ప్రమాదాలు నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు సీనియర్ నాయకులు రాజా సుధాకర్, గన్రెడ్డి నగేష్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మొలకెత్తిన విత్తనాల బంతులు చూస్తే ఆనందం వెల్లివిరిసింది.

- విద్యార్థుల కృషి తో విత్తనాల బంతులు తయారీ.
- సామాజిక వనాలు పెంచి భూతాపం తగ్గించుదాం.
- ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించుదాం.





**విశాఖపట్నం, పెన్ సత్తా, జులై 20:**
మొలకెత్తిన విత్తనాల బంతులు చూస్తే ఆనందం వెల్లివిరిసింది అని వి ఎం ఆర్ డి ఎ, ఎఫ్ ఆర్ ఒ, పి శిరీష పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఎఎస్ రాజా మహిళా జూనియర్ కళాశాల లో మొలకెత్తిన విత్తనాల బంతులు గురించి గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విద్యార్థుల కృషి తో విత్తనాల బంతులు తయారవ్వడం ఆనందంగా ఉంది అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థీ ఒక వంద విత్తనాల బంతులు తయారు చేస్తే పర్యావరణానికి ఎంతో మేలు చేకూరుతుందని వివరించారు. 2000 సంవత్సరం నుంచి గ్రీన్ క్లైమేట్ టీం రత్నం తో కలిసి ఎఎస్ రాజా మహిళా జూనియర్ కళాశాల విత్తనాల బంతులు తయారు చేయడం అంటే అదొక గొప్ప విషయం అని వివరించారు. సామాజిక వనాలు పెంచి భూతాపం తగ్గించుదాం అని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించుదాం అని కోరారు. గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం మాట్లాడుతూ విత్తనాల బంతులు తయారు చేయడం పది వేల సంవత్సరాల క్రితం అప్పటి మానవులు చేసిన కృషి అని వివరించారు. ఏనుగు లద్దె నుండి మొక్కలు రావడం చూసి ఆ విధానంతో విత్తనాల బంతులు తయారు చేయడం జరిగిందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా పెద్ద ఎత్తున విత్తనాల బంతులు తయారు చేయడం ద్వారా సామాజిక వనాలు పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జగదీష్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఊర్మిళ, బయాలజీ లెక్చరర్ లక్ష్మీ దుర్గ, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ సమన్వయకర్త జె రాజేశ్వరి తదితరులు మాట్లాడారు.

# పిసిపిఐఆర్ రోడ్ లో కాగిత రైతులకు క్రాసింగ్ ఏర్పాటు చేయాలి



**ఆర్ అండ్ బి ఈఈ కి వినతి పత్రం అందజేసిన కాగిత రైతులు**

**నక్కపల్లి, పెన్ సత్తా, జులై 20:** ఏపీఐఐసీ ద్వారా నూతనంగా ఏర్పాటు చేస్తున్న పి సి పి ఐ ఆర్ రోడ్లో రైతులు రోడ్డు దాటేందుకు అనుకూలమైన క్రాసింగ్( యూటర్న్ ) ఏర్పాటు చేయాలని సోమవారం ఆర్ అండ్ బి ఈ ఈ కి వినతి పత్రం అందజేశారు. కాగిత గ్రామానికి చెందిన పలువురు రైతులు అనకాపల్లి ఆర్ అండ్ బి కార్యాలయంలో ఈ ఈ ని కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారంతా మాట్లాడుతూ కాగిత గ్రామం నుండి పి సి పి ఐ ఆర్ రోడ్డుకు ఎగువ ప్రాంతాల్లో ఉన్న పంట భూములకు వెళ్లేందుకు అనువుగా ప్రస్తుతం ఉన్న రహదారి ఎదురుగా రెండు చోట్ల రోడ్డు క్రాసింగ్ ( యూటర్న్ ) ఇవ్వాలని కోరడమైనదని అన్నారు. ఇప్పటికే తహసిల్దార్, ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశామని తెలిపారు. దీనిలో భాగంగా ఆర్ అండ్ బి జేఈ, ఈ ఈ లకు రైతుల సమస్యలను అర్జీ ద్వారా తెలియజేశామని వారు పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ఆమె రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అనుకూలమైన యూటర్న్ ఏర్పాటు చేస్తామని ఈ సమస్యను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి రైతుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు గుమ్మెళ్ళ గోవిందరావు, జమీలు, పోతంశెట్టి వరప్రసాద్, వీరబాబు తదితరులు ఉన్నారు.

# నక్కపల్లి లో జగన్ 2.ఓ సూపర్ యాప్ ఆవిష్కరణ

**నక్కపల్లి, పెన్ సత్తా, జులై 20:** మండల కేంద్రం నక్కపల్లి సుబ్బరామిరెడ్డి కళ్యాణమండపం వద్ద జగనన్న 2.ఓ సూపర్ యాప్ ఆవిష్కరణ సోమవారం జరిగింది. వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో జగన్ 2.ఓ సూపర్ యాప్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసీపీ కార్యకర్తల కోసం ప్రత్యేకంగా ఈ సూపర్ యాప్ ను రూపొందించారన్నారు. వైసీపీ కార్యకర్తలపై రాష్ట్రంలో జరుగుతున్న దాడులు అరాచకాలను ఈ యాప్ ద్వారా నేరుగా పార్టీ అగ్ర నాయకత్వానికి చేరవేసే అవకాశం ఉందన్నారు. ప్రజల సమస్యలు, పార్టీ సమస్యలు ప్రతీ కార్యకర్త మండల స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు చర్చించే అవకాశం ఈ సూపర్ యాప్ ద్వారా కల్పించడం జరిగిందన్నారు. జగనన్న 2.ఓ సూపర్ యాప్ తో




కార్యకర్తలకు ఎంతో ఉత్సాహం ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొర్ల గోవిందరావు, వైస్ ఎంపీపీ వెలాగా ఈశ్వరరావు, అల్లాడ కొండబాబు, వెలగా రమేష్ తదితరులు ఉన్నారు.

# జూలై 23న మోటార్ సైకిల్ ర్యాలీ



**మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి**

**ధర్మవరం,జూలై 20:**పట్టణంలో జులై 23న చేనేత రంగ సమస్యలపై పోరాడేందుకు మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహించడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,చేనేత రంగం నేడు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.నేతన్నలకు వైఎస్ఆర్సిపి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వం ప్రకటించిన నేతన్న నేస్తం పథకం కింద గత మూడు సంవత్సరాలుగా ఆర్థిక సహాయం ఇప్పటికీ అర్హులైన లబ్ధిదారులకు అందలేకపోవడం దారుణమని వారు మండిపడ్డారు.గత మూడు సంవత్సరాలుగా బకాయి ఉన్న 75 వేల రూపాయలను వెంటనే చేనేత కుటుంబాలకు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.అంతే కాకుండా చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే స్పందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.చేనేత కు అండగా ఉంటూ చేనేతను కాపాడుకుందాం అన్న నినాదంతో ఈ మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహిస్తున్నామని తెలిపారు.

అనంతరం ఆర్డిఓ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు.కావున పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు,చేనేత నాయకులు, కార్మికులు ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# కుంటిమద్ది సాగునీటి చెరువును పరిశీలించిన పరిటాల.





**రాప్తాడు, పెన్ సత్తా, జులై 20:**
సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ తో కలిసి కుంటిమద్ది సాగునీటి చెరువును సందర్శించిన ఎమ్మెల్యే పరిటాల సునీత. హంద్రీ - నీవా ప్రాజెక్టు పేరుతో వైసీపీ నాయకులు వారి రాజకీయ ఉనికి కోసం కొత్త డ్రామాలకు తెరలేపడం బాధాకరమన్నారు.

గత టిడిపి ప్రభుత్వం హయాంలో హంద్రీనీవా కాలువ విస్తరణ పనులతో పాటు అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు (పరిటాల రవీంద్ర సాగునీటి పథకం) కాలువ పనులు వేగంగా జరిగాయని అన్నారు.

గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో హంద్రీ - నీవా ప్రాజెక్టు పనులతో పాటు అనేక పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని సునీత అన్నారు. హంద్రీ - నీవా కాలువకు సమాంతర కాలువ నిర్మిస్తామని హామీలిచ్చి ఒక్క అడుగు కూడా ముందుకు వేయకుండా జిల్లా రైతులను, ప్రజలను మోసం చేసి, ఇప్పుడు హంద్రీనీవాపై మాట్లాడడం వింతగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఆగిపోయిన ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు, హంద్రీ - నీవా కాలువ విస్తరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తూ, అనంతపురం జిల్లా రైతులకు శాశ్వత సాగునీటి భరోసా కల్పించే దిశగా వేగంగా ముందుకు సాగుతోందన్నారు.

గత ఏడాది రికార్డు స్థాయిలో 60 టీఎంసీలకు పైగా నీటిని తీసుకురావడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. అటు కుప్పం - ఇటు మడకశిర వరకు నీళ్లు అందించడంతో పాటు, రాప్తాడు నియోజకవర్గం లోని అన్ని చెరువులు, చెక్ డ్యాంలకు నీళ్లు అందించామని, మడకశిర బ్రాంచ్ కెనాల్ పనులు మొన్ననే చేపట్టామని తెలిపారు.

రాజకీయ విమర్శలు, ప్రచారాల కంటే ప్రజల సంక్షేమం, రైతుల అభివృద్ధికే కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధిని ఇటీవల నెల్లూరులో జరిగిన వైసీపీ రౌండ్‌టేబుల్ సమావేశంలో స్వయంగా ఆ పార్టీ మాజీ శాసనసభ్యులు ప్రస్తావించిన విషయాన్ని గమనించాలని ప్రజలను సునీత కోరడం జరిగింది.

## దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

- అద్భుతంగా రాణించే శక్తి సామర్థ్యాలు దిగ్యాంగులకు మాత్రమే ఉంది
- రెవిన్యూ భవనంలో 52 మంది విభిన్న ప్రతిభావంతులకు రూ.65 లక్షల విలువైన మోటారు మూడు చక్రాల వాహనాల ఉచిత పంపిణీ
- ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి




**పుట్టపర్తి, జూలై 20, పెన్ సత్తా,** సమాజంలోని ప్రతి ఒక్కరూ గౌరవప్రదమైన జీవితం గడపాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి అన్నారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తి రెవెన్యూ భవన్‌లో సోమవారం నిర్వహించిన విభిన్న ప్రతిభావంతులకు మోటారు మూడు చక్రాల వాహనాల ఉచిత పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, వికలాంగుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ నారాయణస్వామి, ఆర్డీఓ సువర్ణ, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడీ అర్చన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొత్తం 52 మంది దివ్యాంగులకు రూ.65 లక్షల విలువైన మోటారు మూడు చక్రాల స్కూటర్లను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, దివ్యాంగులు స్వయం సమృద్ధితో జీవించేందుకు అవసరమైన ప్రతి సహాయాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఉపాధి, విద్య, రవాణా, సామాజిక భద్రత వంటి అన్ని రంగాల్లో వారికి మరింత మెరుగైన అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు అందిస్తున్న ఈ మోటారు వాహనాలు వారి నిత్యజీవితంలో ఎంతో ఉపయోగపడటమే కాకుండా, స్వతంత్రంగా తమ పనులు నిర్వహించుకునేందుకు దోహదపడతాయని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తామని తెలిపారు.వికలాంగుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ నారాయణస్వామి మాట్లాడుతూ, దివ్యాంగుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.వాహనాలు అందుకున్న లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, తమ ప్రయాణ అవసరాలు సులభతరం చేసిన కూటమి ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులకు మాజీమంత్రి ట్రాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రభుత్వం నుంచి మంజూరైన ట్రంక్ బాక్సు పెట్టర్లు దుప్పట్లు ప్లేట్లు దుస్తులు విద్యార్థులకు పంపిణీ చేశారు. సత్యమ్మ ఆలయం సమీపంలోని ఎస్సీ హాస్టల్లో 102 మంది విద్యార్థులకు మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా విద్య సామాగ్రితో పాటు విద్యార్థులకు ప్రభుత్వం నుంచి అందించే సంక్షేమ వసతి వస్తువులను అందజేశారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. విద్యార్థుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అత్యంత ప్రాధాన్యత కల్పించి కోట్లాది రూపాయలు విద్యార్థుల సంక్షేమానికి ఖర్చు చేస్తున్నారని గుర్తు చేశారు.

## ఇస్కాన్ ఆధ్వర్యంలో వైభవంగా శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం

- జగన్నాథుని ఆశీస్సులతో ధర్మవరం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలి
- ఇస్కాన్ సేవలు భారతీయ సంస్కృతికి ప్రతిబింబం
- ఎల్ నినో ప్రభావం తగ్గి సమృద్ధిగా వర్షాలు కురవాలని జగన్నాథుని వేడుకున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం, జూలై 20, పెన్ సత్తా,** ఇస్కాన్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం ఆధ్యాత్మిక వైభవంతో సాగింది. ధర్మవరం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నుండి బలిజ కళ్యాణ మండపం వరకు నిర్వహించిన ఈ మహోత్సవంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ జగన్నాథ స్వామి, శ్రీ బలరాముడు, శ్రీ సుభద్రాదేవి ఉత్సవ విగ్రహాలను సుందరంగా అలంకరించి రథంపై ప్రతిష్ఠించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ సంప్రదాయబద్ధంగా బూడిద గుమ్మడికాయతో దిష్టి తీసి, జండా ఊపి శ్రీ జగన్నాథ రథయాత్రకు ఘనంగా శ్రీకారం చుట్టారు. అనంతరం భక్తులతో కలిసి స్వామివారి రథాన్ని లాగుతూ భక్తి భావాన్ని చాటిచెప్పారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ "ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా ధర్మవరంలో శ్రీ జగన్నాథ రథోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయం. శ్రీ జగన్నాథ స్వామి వారి ఆశీస్సులు ధర్మవరం నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను. ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని, పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని జగన్నాథ స్వామిని ప్రార్థిస్తున్నాను." అన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షపాతం అస్థిరంగా ఉండే పరిస్థితులు ఏర్పడి, సాగునీరు, తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్న నేపథ్యంలో జగన్నాథ స్వామి వారి ఆశీస్సులతో ప్రకృతి అనుకూలించి సమృద్ధిగా వర్షాలు కురవాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఇస్కాన్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా ఆధ్యాత్మిక చైతన్యాన్ని విస్తరించడంతో పాటు, అన్నదాన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయక చర్యలు చేపడుతూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు. మానవ సేవే మాధవ సేవ అనే భావనతో సేవలందిస్తున్న ఇస్కాన్ సంస్థ నిర్వాహకులకు ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ధర్మవరంలో ఇస్కాన్ సేవలు విశేషం 2013 సంవత్సరం నుంచి ధర్మవరం ఇస్కాన్ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ భగవద్గీత ప్రచారం, భక్తి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తోంది. 2018 నుంచి జగన్నాథ--బలదేవ--సుభద్ర విగ్రహాల ప్రతిష్ఠతో నిత్యపూజలు నిర్వహిస్తోంది. 2023 నుంచి ధర్మవరంలో స్థలాన్ని శంకుస్థాపన చేసి శాశ్వత ఆలయ నిర్మాణ దిశగా అడుగులు వేస్తుండగా, 2026 నాటికి ఈ రథయాత్ర ఐదో ఏడాదిలోకి ప్రవేశించడం విశేషం. ప్రస్తుతం ఆలయ ఇన్‌చార్జిగా శ్రీకృష్ణ మాధవదాస్ సేవలందిస్తున్నారు. ఈ మహోత్సవంలో ఇస్కాన్ ప్రతినిధులు, వివిధ హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ జగన్నాథ స్వామి వారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం మొత్తం భక్తిరసంతో, హరినామ సంకీర్తనలతో, ఆధ్యాత్మిక ఉత్సాహంతో కొనసాగింది.

# ‘అపార్’ తల్లిదండ్రుల ఇష్టం

**న్యూఢిల్లీ:** పాఠశాల విద్యార్థుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ‘అపార్’(ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) ఐడీల నమోదుపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ పథకానికి సమ్మతిని నిరాకరించేందుకు, తప్పుకునేందుకు తల్లిదండ్రులకు అవకాశం కల్పించేలా సవరణలు చేపట్టాలంది. ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ)కి మార్గదర్శకాలు జారీ చేస్తామంది. నూతన విద్యా విధానం--2020 ప్రకారం కేంద్రం ప్రారంభించిన అపార్ పథకం కింద విద్యార్థుల కోసం ఒక ప్రత్యేకమైన, జీవితకాల 12--అంకెల ’స్టూడెంట్ ఐడీ’ రూపొందిస్తారు. ఇది విద్యార్థుల అన్ని విద్యాపరమైన రికార్డులకు ఒక డిజిటల్ పాస్‌పోర్ట్‌లా పనిచేస్తుంది. ఇందులో మార్కుల జాబితాలు, డిగ్రీ సరి?టఫికెట్లు, ఇతర విజయాల వివరాలన్నీ నిక్షిప్తమై ఉంటాయి.




**బలవంతం, రాజ్యాంగ విరుద్ధం...**
అపార్ ఐడీల నమోదు స్వచ్ఛందమేనని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఆచరణలో దీనిని ఆధార్‌తో అనుసంధానించి విద్యార్థులను బలవంతం చేస్తున్నారంటూ దాఖలైన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్ వాదనలు వినిపిస్తూ.. బోర్డు పరీక్షలు రాసే విద్యార్థులకు అపార్ ఐడీని తప్పనిసరి చేస్తున్నారని తెలిపారు. పరోక్షంగా విద్యార్థులను ఆధార్ కోసం బలవంత పెడుతున్నారన్నారు. కేవలం ఆధార్, అపార్ ఐడీలు లేవన్న కారణంతో విద్యార్థులను పరీక్షలకు అనుమతించకపోవడం విద్యాహక్కు చట్టానికి, రాజ్యాంగానికి విరుద్ధమని వాదించారు. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం--2023 నిబంధనల ఉల్లంఘన జరుగుతోందని తెలిపారు.

**కేంద్రం కూడా అభ్యంతరం తెలపలేదు.**
అపార్ సమ్మతి పత్రంలో ‘ఆప్ట్ --అవుట్’ఆప్షన్ స్పష్టంగా ఉండాలంటూ ఒడిశా హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ధర్మాసనం ఈ సందర్భంగా సమరి?థంచింది. ఆ తీర్పుపై కేంద్ర ప్రభుత్వం కూడా అభ్యంతరం తెలపలేదని గుర్తు చేసింది. అదే తీర్పును దేశవ్యాప్తంగా అమలు చేసేలా సీబీఎస్ఈకి మార్గదర్శకాలు జారీ చేస్తామని తెలిపింది. డేటా ప్రొటెక్షన్, సమ్మతి వంటి అంశాలపై అభ్యంతరాలను కూడా పరిశీలించాలని కోరుతామంది. ఈ పథకం పూర్తిగా స్వచ్ఛందంగానే ఉండాలని, సమ్మతి పత్రాల్లో తల్లిదండ్రులకు తిరస్కరించే అవకాశాన్ని తప్పనిసరిగా కల్పించాలని తేల్చిచెప్పింది. విద్యార్థుల డేటా గోప్యత, తదితర అభ్యంతరాలపై సమగ్ర పరిశీలన జరపాలని సీబీఎస్ఈని ఆదేశిస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

**ప్రతి దాన్నీ అనుమానించొద్దు...**
దేశంలో జరిగే ప్రతీ పరిణామాన్ని అనుమానపు దృష్టితో చూడొద్దని సుప్రీంకోర్టు హితవు పలికింది. విద్యార్థుల విద్యా ప్రణాళిక, రికార్డుల నిర్వహణ కోసం ఒకే విశిష్ట గుర్తింపు తీసుకురావడం మంచి పరిణామమేనని, దీనిని స్వాగతించాలని అభిప్రాయపడింది. దేశంలో డేటా భద్రతా చట్టం అమలులో ఉందని, ఎవరూ దానిని ఉల్లంఘించడానికి వీల్లేదని వ్యాఖ్యానించింది. అయితే, సేకరించిన విద్యార్థుల డేటాను ఏ ఉద్దేశం కోసం తీసుకున్నారో, ఆ విద్యా సంబంధిత అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేసింది.

# తొలి రోజే దుమారం

**న్యూఢిల్లీ:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలి రోజు సమావేశాలు విపక్షాల నినాదాల హోరులో కొట్టుకుపోయాయి. ఎలాంటి చర్చలు జరగకుండానే లోక్‌సభ, రాజ్యసభలు సోమవారం అర్థ్?ధంతరంగా ముగిసి మంగళవారానికి వాయిదాపడ్డాయి. ప్రతిష్టాత్మక నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ, అయోధ్య రామ మందిరంలో కోట్ల రూపాయల విరాళాల చోరీ, జంతర్‌మంతర్ వద్ద విద్యార్థులపై లాఠీచార్జ్ తదితర కీలకాంశాలపై చర్చ చేపట్టాలంటూ విపక్ష పార్టీల నేతలు పట్టుబట్టడంతో పార్లమెంట్ ఉభయసభల్లో తొలిరోజే ప్రతిష్టంభన నెలకొంది. ‘ఇండియా’కూటమి నేతల ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో ఉభయసభలు హోరెత్తిపోయాయి. తామిచ్చిన వాయిదా తీర్మానాలపై చర్చ కు విపక్షాలు పట్టుబట్టాయి. దీంతో లోక్‌సభలో ప్రశ్నోత్తరాలు, జీరో అవర్ సమయం వృథాగా ఖర్చయిపో యాయి. సభాకార్యకలాపాలకు విపక్ష సభ్యులు అడ్డుతగలడంతో లోక్‌సభ, రాజ్యసభలు తలో ఆరుసార్లు వాయిదాపడ్డాయి. ఉభయ సభాపతులు ఇరుసభలను మంగళవారానికి వాయిదావేశారు.



**ఆరంభం నుంచే అట్టుడికిన లోక్‌సభ..**
ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభమైన వెంటనే మరణించిన మాజీ ఎంపీలకు నివాళులు అర్పించారు. అనంతరం స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాల సమయాన్ని ప్రారంభించేందుకు ప్రయత్నించినప్పటికీ ప్రతిపక్ష సభ్యులు వివిధ అంశాలపై చర్చ కోరుతూ వెంటనే నినాదాలు చేశారు. సభ నినాదాలతో నడవదని, సభ్యులు తమ స్థానాల్లో కూర్చొని సభా కార్యక్రమాలకు సహకరించాలని స్పీకర్ బిర్లా విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ కాంగ్రెస్, ఎస్పీ, ఆర్జేడీసహా పలు ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాల్లోంచి లేచి ముందుకొచ్చి ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. నినాదాలతో లోక్‌సభలో గందరగోళం నెలకొనడంతో స్పీకర్ ఓం బిర్లా సభ్యులను శాంతించాలని మరోమారు కోరారు. అయినప్పటికీ ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలు కొనసాగడంతో మొదట మధ్యాహ్నం 12 గంటల వరకు సభను వాయిదా వేశారు. అనంతరం తిరిగి ప్రారంభం అయ్యాక విపక్షాల ఆందోళన కొనసాగడంతో వాయిదాల పర్వం కొనసాగి, చివరికి సభ మంగళవారానికి వాయిదా పడింది.

**రాజ్యసభలోనూ వాయిదాల పర్వం..**
రాజ్యసభలో పత్రాల సమర్పణ, నూతన సభ్యుల ప్రమాణస్వీకారం, మృతిచెందిన సభ్యులకు సంబంధించిన సంతాప తీర్మానాల అనంతరం సభా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. వెంటనే రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే మాట్లాడారు. నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ అంశాన్ని ప్రస్తావించారు. “జంతర్‌మంతర్‌లో నిరసన తెలుపుతున్న విద్యార్థుల గొంతు ప్రభుత్వం నొక్కేస్తోంది. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన సమస్యపై చర్చ జరగాల్సిందే. జంతర్‌మంతర్‌లో నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ప్రభుత్వం బలప్రయోగం, లాఠీఛార్జి చేస్తోంది. వారి గొంతును అణచివేస్తోంది”అని ఖర్గే అన్నారు. ఖర్గే వ్యాఖ్యలపై అధికార కూటమి ఎంపీలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ మధ్యాహ్నం 12 గంటల వరకు సభను వాయిదావేశారు. తర్వాత సభ మొదలైనా పరిస్థితి అలాగే కొనసాగింది. జంతర్‌మంతర్‌లో విద్యార్థులపై లాఠీచార్జ్ చేసిన పోలీసులపై చర్య తీసుకోవాలని విపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. అయోధ్యలోని రామమందిరంలో కోట్ల రూపాయల విరాళాలను చోరీచేసిన ఉదంతంపై చర్చ జరపాలని పట్టుబట్టారు. ఈ డిమాండ్లు, నినాదాల నడుమ సభ మంగళవారానికి వాయిదా పడింది.

**లోక్‌సభ ముందుకు జడ్జీల బిల్లు..**
ఇంతటి నినాదాల హోరులోనూ ప్రభుత్వం లోక్‌సభలో ఒక బిల్లును విజయవంతంగా ప్రవేశపెట్టింది. సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను పెంచేందుకు గతంలో జారీచేసిన ఆర్డినెన్స్ స్థానంలో రూపొందించిన బిల్లును లోక్‌సభలో న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ప్రవేశపెట్టారు.

# అంతరిక్ష రంగంలో యువత అద్భుతాలు

**న్యూఢిల్లీ:** ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురవాలని, అదేమాదిరి వర్షాకాల సమావేశాలు ఫలప్రదంగా సాగాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం సందర్భంగా సోమవారం ఆయన పార్లమెంట్ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు. “రెండూ బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది. అప్పుడు అందరి జీవితాల్లో వెలుగులు నిండుతాయి. ఇదే ఆశతో ఈసారి వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుకుందాం. అదే విధంగా ఈసారి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సైతం ఫలప్రదంగా సాగాలనీ కోరుకుందాం. సభలో నిర్మాణాత్మక చర్చల ద్వారా దేశ ప్రగతికి, ప్రజా సంక్షేమానికి దోహదపడాలి. రాజకీయాలకు అతీతంగా అనుభవజ్ఞులైన ఎంపీల విజ్ఞానం దేశాభివృద్ధి కోసం ఉపయోగపడాలి. బలమైన వాదనలు ఉన్నప్పుడు ప్రశాంతంగా మాట్లాడినా మన గళాన్ని సమర్థవంతంగా వినిపించవచ్చు”అని మోదీ చెప్పారు. “దేశ పురోగతిలో యువత పాత్ర అత్యంత కీలకం. వారి సామర్థ్యాలు, ఆకాంక్షలు అంతరిక్షమంత విశాలమైనవి. గడిచిన నెల రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ, అంతరిక్ష రంగాల్లో అసాధారణ మైలురాళ్లను భారత్ అధిగమించింది. భారతీయ వ్యోమగామి గత ఏడాది వర్షాకాల సమావేశాల



ముందు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. ఈసారి వర్షాకాల సమావేశాలకు ముందు భారతీయ అంకుర సంస్థ స్కైరూట్ ప్రయోగించిన విక్రమ్--1 రాకెట్ విజయవంతంగా గగనతలంలోకి వెళ్లింది. భారతీయ యువత ఆశలు, ఆశయాలకు నింగిలాగా ఎలాంటి హద్దుల్లేవనడానికి ఈ విజయమే నిదర్శనం”అని మోదీ కొనియాడారు.

**7.7 శాతం వృద్ధిరేటు...**
“పశి?చమాసియాలో యుద్ధ పరిస్థితుల వల్ల అంతర్జాతీయంగా పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ, ఎరువులు, రసాయనాల దిగుమతులపై తీవ్ర ప్రభావం పడినప్పటికీ భారతదేశం 7.7 శాతం వృద్ధిరేటును నమోదుచేసింది. ప్రపంచంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలవడం దేశానికున్న అపారమైన శక్తికి నిదర్శనం”అని మోదీ అన్నారు.

**56 ఏళ్ల యువకుని గురించి మాట్లాడట్లేదు**
**రాహుల్‌కు మోదీ చురక**
స్కైరూట్ సంస్థ విజయం గురించి మాట్లాడుతూ రాహుల్ గాంధీనుద్దేశిస్తూ మోదీ పరో క్షంగా వ్యంగ్య వ్యాఖ్యలుచేశారు. యువకులు ఎంతో సాధిస్తున్నారని, రాహుల్ 56 ఏళ్లు వచ్చినా పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో విఫలమయ్యారనే అర్థం ధ్వనించేలా మోదీ పరోక్షంగా చురకలంటించారు. “అంతరిక్షంలో అద్భుతం సృష్టించిన స్కైరూట్ అంకురసంస్థలోని బృంద సభ్యుల సగటు వయస్సు కేవలం 28 ఏళ్లు మాత్రమే. యువత అద్భుతాలు చేస్తోంది. నేనిక్కడ 56 ఏళ్ల యువకుడి(రాహుల్) గురించి మాట్లాడటం లేదు. 28 ఏళ్ల వయస్సున్న దేశీయ యువతే అంతరిక్షంలో భారత జెండాను ఎగరేసింది”అని మోదీ వ్యాఖ్యానించారు. ప్రైవేట్ రంగానికి కల్పించిన సంస్కరణల వల్లే సాహసోపేతమైన విజ యాలను యువత సాధిస్తోందని మోదీ అన్నారు.

## కోరలు చాస్తున్న పేదరికం




దాయాది దేశం పాకిస్థాన్‌ను పేదరికం చుట్టుముడుతోంది. గడిచిన ఆరేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఒడిదొడుకులకు లోనుకావడంతో నిరుపేదల సంఖ్య ప్రమాదకర స్థాయిలో పెరిగిపోయింది. వరుస ఆర్థిక సంక్షోభాలు, అధిక ద్రవ్యోల్బణం, బలహీనమైన వృద్ధి రేటు వంటి కారణాలతో కుటుంబ ఆదాయాలు గణనీయంగా క్షీణించాయి. ఫలితంగా దేశ జనాభాలో దాదాపు 29 శాతం మంది పేదరిక రేఖకు దిగువన జీవిస్తున్నారని ఒక తాజా నివేదిక వెల్లడించింది. 2018-19లో 21.8 శాతంగా ఉన్న పేదరికం, 2024-25 నాటికి 28.9 శాతానికి చేరింది. అంటే కేవలం ఆరేళ్లలోనే పేదరికం 7 శాతం పెరిగింది. హౌస్‌హోల్డ్ ఇంటిగ్రేటెడ్ ఎకనామిక్ సర్వే (హెచ్ఐఈఎస్), పాకిస్థాన్ సోషల్ అండ్ లివింగ్ స్టాండర్డ్స్ మెజర్‌మెంట్ (పీఎస్ఎల్ఎం) డేటా ఆధారంగా ‘డాన్’ పత్రిక ఈ విశ్లేషణను ప్రచురించింది. దాదాపు ఆరేళ్ల విరామం తర్వాత విడుదలైన ఈ గణాంకాలు.. దేశం ఎదుర్కొన్న బహుళ సంక్షోభాల ప్రభావాన్ని స్పష్టం చేస్తున్నాయి. పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాలపై ఈ ప్రభావం మరింత తీవ్రంగా ఉంది. గ్రామీణ పాకిస్థాన్‌లో పేదరికం సుమారు 8 శాతం మేర పెరగగా, పట్టణ ప్రాంతాల్లో ఇది 6 శాతంగా నమోదైంది. పదేపదే తలెత్తిన చెల్లింపుల సంక్షోభం, కోవిడ్-19 మహమ్మారి, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, దీర్ఘకాలిక స్థూల ఆర్థిక సర్దుబాట్లు వంటివి ఈ దుస్థితికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. విశ్లేషకులు ఈ పరిస్థితిని జీవన ప్రమాణాల మెరుగుదల విషయంలో ‘కోల్పోయిన దశాబ్దం’గా అభివర్ణిస్తున్నారు. గత రెండు సర్వేల మధ్య కాలంలో ద్రవ్యోల్బణాన్ని సర్దుబాటు చేసిన తర్వాత చూస్తే, సగటు కుటుంబ ఆదాయాలు, వినియోగం గణనీయంగా తగ్గినట్లు నివేదిక పేర్కొంది. ఆర్థిక వృద్ధి సానుకూలంగా ఉన్నప్పటికీ, పేదరికం పెరగడం ఆందోళన కలిగించే అంశం. ఈ వృద్ధి ఫలాలు ఎక్కువగా ఉన్నత ఆదాయ వర్గాలకే చేరాయని, దిగువ ఆదాయ వర్గాల వాస్తవ ఆదాయాలు, కొనుగోలు శక్తి తీవ్రంగా దెబ్బతిన్నాయని ఇది సూచిస్తోంది.

పేద కుటుంబాలు ఎక్కువగా రోజువారీ వేతనాలపై ఆధారపడతాయి. అధిక ద్రవ్యోల్బణం, ఆర్థిక అంతరాయాల వల్ల ఈ వర్గాలే ఎక్కువగా నష్టపోయాయి. మరోవైపు, సంపన్న వర్గాలు రియల్ ఎస్టేట్, ఆర్థిక పెట్టుబడుల వంటి ఆస్తులను కలిగి ఉండటంతో, ధరల పెరుగుదల ప్రభావాన్ని తట్టుకోగలిగారు. దీంతో దేశంలో ఆదాయ అసమానతలు మరింత పెరిగాయి. ప్రస్తుత భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, బాహ్య ఆర్థికపరమైన రిస్కుల మధ్య, పెరుగుతున్న పేదరికాన్ని, విస్తరిస్తున్న అసమానతలను పరిష్కరిస్తూనే ఆర్థిక వృద్ధిని కొనసాగించడం పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థకు పెను సవాలుగా మారింది.

## డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళనలు కొనసాగుతాయి



నీట్-యూజీ 2026 ప్రశ్నాపత్రం లీకేజీతో పాటు పలు పరీక్షల్లో జరిగిన అవకతవకలపై ఆరోపణలు వెల్లువెత్తడంతో ఢిల్లీలో నిరసనలు ఉధృతమయ్యాయి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో ఆందోళనలు కొనసాగుతున్న నేపథ్యంలో, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు సోమవారం కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో భేటీ అయ్యారు. సీజేపీ ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా ఢిల్లీలోని నడ్డా నివాసంలో సుమారు 10 నిమిషాల పాటు సమావేశమై, తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సమస్యపై అంతర్గతంగా ఉన్నత స్థాయిలో చర్చిస్తామని మంత్రి హామీ ఇచ్చారని, అయితే ఎటువంటి నిర్దిష్ట హామీలు లభించలేదని సౌరవ్ దాస్ ‘ఎక్స్’ వేదికగా వెల్లడించారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం రోజే సీజేపీ ‘పార్లమెంట్ ముట్టడి’కి పిలుపునివ్వడంతో జంతర్ మంతర్ వద్దకు విద్యార్థులు, యువత భారీగా చేరుకున్నారు. అక్కడి నుంచి పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నప్పటికీ ముందుకు వెళ్లేందుకు యత్నించిన ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు కొన్నిచోట్ల లాఠీఛార్జ్ చేయడంతో పాటు బాష్పవాయువును ప్రయోగించారు. సోషల్ మీడియాలో ఒక వ్యంగ్య ఉద్యమంగా ఆరంభమైన కాక్రోచ్ జనతా పార్టీ, ప్రస్తుతం పరీక్షల లీకేజీలు, సాంకేతిక వైఫల్యాలపై నిరంతరాయంగా పోరాడుతోంది. ఈ ఉద్యమానికి మద్దతుగా పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ సుదీర్ఘ నిరాహార దీక్ష చేపట్టారు. ఆందోళనలు ప్రారంభమైన తర్వాత సీజేపీ నేతలతో కేంద్ర ప్రభుత్వం ఉన్నత స్థాయిలో చర్చలు జరపడం ఇదే ప్రథమం. తమ డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత నిరసనలు కొనసాగిస్తామని సీజేపీ నాయకత్వం తేల్చిచెప్పింది.

## జగన్నాథుడి ఆభరణాల లెక్కింపు పూర్తి!

పూరి: ఒడిశా పవిత్ర పుణ్యక్షేత్రం పూరి జగన్నాథుడి ఆభరణాల భాండాగారం రత్నభాండార్ ప్రత్యేక లెక్కింపు పూర్తయినట్లు అధికారులు ప్రకటించారు. అంతర్జాతీయ ప్రఖ్యాత పూరి జగన్నాథ యాత్ర ముగిసి జగన్నాథ, బలభద్రులు ఇద్దరు గుండిచ దేవస్థానంలోకి ప్రవేశించిన తరువాత ఈ ప్రత్యేక పరిశీలన నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.ఒడిశా ప్రభుత్వం నిర్దేశించిన రీతిలో ఆదివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. దేవాలయంలోని వేర్వేరు పండుగల నేపథ్యంలో రత్నభాండార్ ప్రత్యేక పరిశీలన కార్యక్రమాన్ని మే నెల 23వ తేదీన నిలిపివేసిన విషయం తెలిసిందే. గత నెలలో స్నాన పూర్ణిమ సందర్భంగా ఉత్సవమూర్తుల నుంచి తొలగించిన ఆభరణాల లెక్కింపు, బరువు తూచడం వంటివి చేశారు. ‘రాహు రేఖ’, బంగారు ‘చితా’, వెండి ‘రసిక’ఆభరణాలతోపాటు విగ్రహాలకు సంబంధించిన ఇతర ఆభరణాలను కూడా లెక్కించామని, శ్రీ జగన్నాథ్ దేవాలయ అడ్మినిస్ట్రేషన్ ప్రధాన అడ్మినిస్ట్రేటర్ అరబింద పాధే తెలిపారు. “డిజిటల్ డాక్యుమెంటేషన్‌లో భాగంగా లెక్కింపు, బరువు తూచే ప్రక్రియ మొత్తాన్ని వీడియో తీశాం”అని ఆయన తెలిపారు. ఆభరణాల్లోని రత్నాలు, ఇతర విలువైన రాళ్లను నిపుణులు పరిశీలించారని, తెలిపారు. ప్రభుత్వం ఆమోదించిన ప్రామాణిక ప్రక్రియకు అనుగుణంగా లెక్కింపు ప్రక్రియ పూర్తిచేసినట్లు రత్నభాండార్ పరిశీలన కమిటీ అధ్యక్షులు జస్టిస్ (రిటైర్డ్) బిశ్వనాథ్ రథ్ తెలిపారు. దేవాలయానికి సంబంధించి రెండు రత్నభాండార్‌లు ఉంటే అందులోని బయటి భండాగారం లెక్కింపు ప్రక్రియ ప్రస్తుతం పూర్తవగా లోపలి దాని లెక్కింపు కొనసాగుతున్నట్లు మరో అధికారి తెలిపారు.

# ఫిఫా ప్రపంచకప్.. ఇవి గుర్తుంటాయ్..

**39 రోజులు.. 104 మ్యాచ్‌లు. రసవత్తరంగా సాగిన విశ్వ సాకర్ సంబరం ముగిసింది. ఎన్నో హోరాహోరీ సమరాలు, సంచనాలు, కళ్లు చెదిరే గోల్స్, స్టార్ ఆటగాళ్ల అద్భుత ప్రదర్శన, వివాదాలకు వేదికైన ప్రపంచకప్‌లో చివరికి స్పెయిన్ ట్రోఫీని ముద్దాడింది. ఈ టోర్నీలో గుర్తుండిపోయే అంశాలేంటో చూద్దాం!**



**మరిన్ని జట్లు.. మరింత డ్రామా**

ప్రపంచకప్‌లో రికార్డు స్థాయిలో జట్లు బరిలోకి దిగాయి. జట్ల సంఖ్యను 32 నుంచి 48కి పెంచడంతో మ్యాచ్‌లు ఏకపక్షంగా సాగుతాయేమోనన్న ఆందోళన వ్యక్తమైంది. కానీ టోర్నీ రసవత్తరంగా సాగింది. ఎక్కువ జట్లతో మరిన్ని నాటకీయ మ్యాచ్‌లు జరిగాయి. కేప్ వెర్డె, డీఆర్ కాంగో, కురసావ్ వంటి చిన్న జట్లు తమ ప్రదర్శనతో అందరినీ ఆశ్చర్యపరిచాయి. గ్రూప్ దశలో స్పెయిన్‌ను నిలువరించిన కేప్‌వెర్డె.. నాకౌట్లో అర్జెంటీనాను భయపెట్టింది. ఆ మ్యాచ్‌లో అర్జెంటీనా 3-2తో కష్టపడి గెలిచింది. ఊహించని విధంగా గ్రూప్ దశ దాటిన డీఆర్ కాంగో.. నాకౌట్లో ఇంగ్లాండ్‌కు గట్టి పోటీ ఇచ్చింది. కురసావ్ కూడా ఆకట్టుకుంది. గ్రూప్‌లో తన ఆఖరి మ్యాచ్ వరకు నాకౌట్ రేసులో ఉంది.

**మెరిసిన స్టార్లు**

చాలా మంది స్టార్లు అంచనాలకు తగ్గట్లే సత్తా చాటారు. లియోనల్ మెస్సి, ఎంబాపె, హాలాండ్ (7 గోల్స్), బెల్లింగ్‌హామ్ (7), హ్యారీ కేన్ (6) టోర్నీలో అదరగొట్టారు. ఎంబాపె 10 గోల్స్‌తో గోల్డెన్‌బూట్‌ను అందుకోగా.. మెస్సి ఎనిమిది గోల్స్ చేశాడు. పోర్చుగల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో మాత్రం ప్రభావం చూపలేకపోయాడు. తన జట్టును ఆశించినట్లుగా ముందుకు తీసుకెళ్లలేకపోయాడు.

**'వార్' గొడవ**

వీడియో అసిస్టెంట్ రిఫరీ (వార్) ఈ ప్రపంచకప్‌లో అనేక వివాదా స్పద నిర్ణయాలకు కేంద్రబిందువైంది. వార్ వల్ల జర్మనీ, క్రొయేషియా, ఈజిప్ట్ జట్లు కీలక గోల్స్ కోల్పోయాయి. ఈ జట్లకు న్యాయంగా దక్కాల్సిన గోల్స్‌ను వార్ ఇవ్వలేదన్నది విమర్శ. వార్ వల్ల తమకు అన్యాయం జరిగిందని ఈజిప్ట్ కోచ్ హసన్ మండిపడ్డాడు.

**టికెట్ల ధరలు భారీగా పెరిగినా..**

2022తో పోలిస్తే ఈ ప్రపంచకప్ మ్యాచ్‌లకు టికెట్ల ధరను ఫిఫా భారీగా పెంచింది. టికెట్లు సామాన్యులకు అందుబాటులో లేవన్న విమర్శలొచ్చాయి. అయినా మ్యాచ్‌లను వీక్షించేందుకు ప్రేక్షకులు భారీగా స్టేడియాలకు వచ్చారు.

**హైడ్రేషన్ బ్రేక్‌లు**

ఫిఫా తొలిసారి ప్రపంచకప్‌లో హైడ్రేషన్ బ్రేక్‌లను అమలు చేసింది. మ్యాచ్‌లో రెండు అర్ధభాగాల్లో మూడేసి నిమిషాల విరామాన్నిచ్చారు. మాజీ ఆటగాళ్లు ఈ విధానాన్ని తప్పు పట్టారు. విరామం సందర్భంగా ప్రేక్షకులు అసహనం వ్యక్తం చేశారు. భవిష్యత్తు ప్రపంచకప్పుల్లో ఈ హైడ్రేషన్ బ్రేకులు ఉండకపోవచ్చు.

**గోల్డెన్ బూట్: కిలియన్ ఎంబాపె (10 గోల్స్)**

ఫుట్‌బాల్ ప్రపంచకప్‌లో అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడికిచ్చే గోల్డెన్ బూట్‌ను ఫ్రాన్స్ స్టార్ కిలియన్ ఎంబాపె (10 గోల్స్) కైవసం చేసుకున్నాడు. అతడు 2022లోనూ (8 గోల్స్‌తో) గోల్డెన్ బూట్ గెలుచుకున్నాడు. రెండో స్థానంలో నిలిచిన మెస్సి (8, అర్జెంటీనా) సిల్వర్ బూట్, జూడ్ బెలింగ్‌హామ్ (7, ఇంగ్లాండ్) బ్రాంజ్ బూట్ దక్కించుకున్నారు.

ఉత్తమ యువ ఆటగాడు: కుబార్సి (స్పెయిన్)

**గోల్డెన్ బాల్: రోడ్రి (స్పెయిన్)**

ఉత్తమ ఆటగాడికిచ్చే గోల్డెన్ బాల్ పురస్కారాన్ని స్పెయిన్ కెప్టెన్ రోడ్రి దక్కించుకున్నాడు. టోర్నీలో ఒక్క గోలూ కొట్టకపోయినా అత్యధిక పాసులతో (753) కీలక పాత్ర పోషించాడు. మెస్సి సిల్వర్ బాల్, ఎంబాపె బ్రాంజ్ బాల్ అందుకున్నారు.

# అనేవాళ్లు అంటూనే ఉంటారు..: రోహిత్ శర్మ



లండన్: క్రికెట్లో కొనసాగుతున్నంత వరకు తనపై విమర్శలు వస్తూనే ఉంటాయని భారత స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ వ్యాఖ్యానించాడు. "అరంగేట్రం చేసినప్పటి నుంచీ మాటలు అంటూనే ఉన్నారు. నేను క్రికెట్లో కొనసాగుతున్నంత వరకు విమర్శలు వస్తూనే ఉంటాయి. కానీ వాటితో పోరాడటం కాకుండా పరుగులు సాధించడంపై దృష్టి పెడతాను. జట్టు విజయంలో భాగమయ్యేందుకు ప్రయత్నిస్తా. నా దేశానికి ప్రాతినిధ్యం వహించడం, బ్యాటుతో నా కర్తవ్యాన్ని నిర్వర్తించడమే నా పని. కెరీర్ ఆరంభం నుంచీ అదే చేస్తున్నా. ఇక ముందూ అదే చేస్తా" అని 39 ఏళ్ల రోహిత్ అన్నాడు. ఆదివారం ఇంగ్లాండ్‌తో మూడో వన్డే తర్వాత రోహిత్‌కు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తాడని ఊహాగానాలు వినిపించాయి. ప్రతిష్ఠాత్మక లార్డ్స్ మైదానంలో శతకం (138; 110 బంతుల్లో 17ఐ4, 5ఐ6) సాధించిన తొలి భారత క్రికెటర్‌గా నిలిచాడు.

# టికి టాకా దూకుడుగా..



అవతలున్నది డిఫెండింగ్ ఛాంపియన్. మొత్తంగా మూడుసార్లు కప్పు గెలిచిన జట్టు. మెస్సి లాంటి మేటి ఆటగాడికి తోడు ఎంతోమంది ప్రతిభావంతులు ఆ జట్టులో ఉన్నారు. అలాంటి జట్టు ఫైనల్లో ఆడుతోందంటే.. అవతల ఎంత గొప్ప టీమ్ ఉన్నా మ్యాచ్ హోరాహోరీగానే సాగుతుందని అనుకుంటాం. కానీ ఆదివారం మాత్రం అర్జెంటీనా పసికూనలా మారిపోయింది. మెస్సి సాధారణ ఆటగాడైపోయాడు.ప్రత్యర్థి జట్టు రెండంకెల సంఖ్యలో లక్ష్యంపైకి బంతిని కొడితే, 120 నిమిషాల వ్యవధిలో అర్జెంటీనా టార్గెట్‌పై ఒక్కటంటే ఒక్క షాట్ కూడా ఆడలేదంటే.. ఆ జట్టు అసలు గోల్ అవకాశాలే సృష్టించుకోలేదంటే.. మెస్సి బృందానికి అసలు బంతి దొరకడమే గగనమైందంటే.. ఫుట్‌బాల్ ప్రపంచకప్ ఫైనల్‌ను స్పెయిన్ ఎంత ఏకపక్షం చేసిందో అర్థం చేసుకోవచ్చు. ఈ ఒక్క రోజు అర్జెంటీనాకు కలిసి రాలేదని, ప్రత్యర్థి అనుకోకుండా అలా ఆడేసిందని అనుకుంటే పొరపాటే. స్పెయిన్ ఎన్నో ఏళ్ల కృషి ఫలితమే ఈ ప్రపంచకప్."మా ప్రదర్శన వెనుక అయిదేళ్ల కష్టం ఉంది. మేం కొన్నేళ్ల నుంచి నిలకడగా మెరుగవుతూనే ఉన్నాం. ఈ తరం ఘనమైన వారసత్వాన్ని ఇవ్వబోతోందని నేను ఇంతకుముందే చెప్పా".. స్పెయిన్ కెప్టెన్ రోడ్రి చేసిన వ్యాఖ్య ఇది. దీన్ని బట్టే అర్థమవుతుంది స్పెయిన్ ఎన్నో ఏళ్ల నుంచి ఈ విజయం కోసం కష్టపడుతోందని. 2010లో ఫేవరెట్‌గా బరిలోకి దిగి, అంచనాలకు తగ్గ ఆటతో కప్పు గెలిచిన స్పెయిన్.. తర్వాతి మూడు టోర్నీల్లో నిరాశపరిచింది.2014లో గ్రూప్ దశకు పరిమితమైన ఆ జట్టు.. గత రెండు పర్యాయాలు ప్రిక్వార్టర్స్‌లోనే నిష్క్రమించింది. 2022 వైఫల్యం అనంతరం, వెంటనే తర్వాతి ప్రపంచకప్ లక్ష్యంగా స్పెయిన్ ప్రణాళికలతో సిద్ధమైంది. జట్టును ప్రక్షాళన చేసింది. కోచ్‌గా లూయిస్ ఫుయెంటేను నియమించింది. కెప్టెన్ బస్కెట్స్ సహా 30 ఏళ్లు పైబడ్డ ఆటగాళ్లందరినీ సాగనంపి జట్టుకు యువ రక్తం ఎక్కించిన కోచ్.. జట్టు ఆటతీరును, వ్యూహాలను మార్చేశాడు.

**విజయానికి గుర్తుగా.. తీసుకెళ్లేందుకు నెట్‌ను కత్తిరిస్తున్న స్పెయిన్ ఆటగాడు**

పాత శైలి మెరుగులు దిద్ది..: ప్రపంచ ఫుట్‌బాల్‌లో ఒకప్పుడు ఒక్కో జట్టు ఒక్కో శైలితో ఆడేది. ముఖ్యంగా ఐరోపా జట్ల శైలిలి ఒకలా ఉండేది. దక్షిణ అమెరికా జట్లు ఇంకోలా ఆడేవి. కానీ క్లబ్ ఫుట్‌బాల్ వల్ల ఆటగాళ్లు ఏదో ఒక శైలిలోనే ఆడడం తగ్గిపోయింది. పెరిగిన సాంకేతికత వల్ల విశ్లేషణ సామర్థ్యం పెరిగి, ఒకే శైలితో ఆడడం వల్ల ప్రత్యర్థులు అందుకు తగ్గ ప్రణాళికలతో బరిలోకి దిగి దెబ్బ తీయడం మొదలైంది. స్పెయిన్ విషయానికి వస్తే.. బార్సిలోనా క్లబ్ నుంచి అందిపుచ్చుకున్న టికి-టాకా శైలితో కొన్నేళ్ల పాటు ఆధిపత్యం చలాయించిన స్పెయిన్.. 2008లో యూరో కప్ గెలవడమే కాక, ఇంకో రెండేళ్లకు ప్రపంచకప్ కలనూ నెరవేర్చుకుంది.

2012లో మరోసారి యూరో ఛాంపియన్ అయింది. చాలా వేగంగా షార్ట్ పాస్‌లు ఇచ్చుకుంటూ బంతిని ఎక్కువ సమయం తమ అధీనంలో ఉంచుకోవడం.. ప్రత్యర్థి ఆటగాళ్లకు బంతి దొరక్కుండా అసహనానికి గురి చేయడం, ఈ క్రమంలో వీలు దొరికినపుడు గోల్ కొట్టడం టికి-టాకా శైలిలో భాగం. కానీ తర్వాత శైలిని ప్రత్యర్థులు చదివేయడం మొదలుపెట్టడంతో 2012 తర్వాత స్పెయిన్ ఆధిపత్యానికి తెరపడింది.

# ఓటీటీ మార్కెట్ స్లో అయినా.. చైతూకి ఎందుకింత డిమాండ్?



సున్నితమైన న్యూట్రల్ రంగుల దుస్తుల్లో క్లాసిక్ హుందాతనాన్ని చాటుతున్న కత్రినా కైఫ్



టాలీవుడ్ లో గత కొంతకాలంగా ఓటీటీ మార్కెట్ జోరు తగ్గిందనే చర్చ సాగుతోంది. ఒకప్పుడు స్టార్ హీరోల సినిమాలకు భారీ మొత్తాలు వెచ్చించిన డిజిటల్ సంస్థలు ఇప్పుడు మాత్రం ఎంపిక చేసిన ప్రాజెక్టులకే పెద్ద మొత్తాలు కేటాయిస్తున్నాయి. అలాంటి పరిస్థితుల్లో అక్కినేని నాగ చైతన్య నటిస్తున్న వృషకర్మ సినిమాకు సంబంధించిన నాన్ థియేట్రికల్ బిజినెస్ వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి.

సినిమా విడుదలకు ఇంకా సమయం ఉండగానే భారీ డిజిటల్, శాటిలైట్ డీల్ జరిగిందనే ప్రచారం వినిపిస్తోంది. దీంతో ప్రస్తుతం ఓటీటీ మార్కెట్ స్లోగా ఉన్నా చైతూకి ఎందుకింత డిమాండ్ ఏర్పడిందనే చర్చ మొదలైంది. ఇటీవల నాగ చైతన్య కెరీర్ లో కీలక మలుపుగా నిలిచిన చిత్రం తండేల్. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా చైతన్య మార్కెట్ ను కూడా పెంచిందని చెప్పాలి.

చాలా కాలంగా ఒక పెద్ద కమర్షియల్ హిట్ కోసం ఎదురుచూసిన చైతూ, తండేల్ తో ఆ లోటును కవర్ చేశారు. ఆ సక్సెస్ ఎఫెక్ట్ ఇప్పుడు ఆయన కొత్త సినిమా వృషకర్మపై కనిపిస్తోందని టాక్ వినిపిస్తోంది. మరోవైపు వృషకర్మ సాధారణ కమర్షియల్ సినిమా కాదు. మిస్టరీ, అడ్వెంచర్, పురాణ అంశాలు, నిధుల అన్వేషణ వంటి అంశాలతో తెరకెక్కుతున్న ఈ చిత్రం నాగ చైతన్యను కొత్త కోణంలో చూపించబోతోంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ లో ట్రెజర్ హంటర్ పాత్రలో చైతూ లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంది.

గతంలో

చేయని రోల్ లో కనిపించబోతుం డటంతో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. దర్శకుడు కార్తీక్ దండు పేరు కూడా ఆ ప్రాజెక్టుకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. విరూపాక్ష వంటి విజయం తర్వాత ఆయన రూపొందిస్తున్న సినిమా కావడంతో ప్రేక్షకులతో పాటు డిజిటల్ సంస్థల్లోనూ నమ్మకం పెరిగినట్లు తెలుస్తోంది.

ఓటీటీ సంస్థలు ఇప్పుడు కేవలం స్టార్ ఇమేజ్ ను మాత్రమే చూడడం లేదు. థియేటర్ల తర్వాత కూడా ఎక్కువకాలం వీక్షకులను ఆకర్షించే కంటెంట్ కే ప్రాధాన్యం ఇస్తున్నాయి. ఆ కోణంలో చూస్తే వృషకర్మలో ఉన్న మిస్టరీ, ఫాంటసీ, థ్రిల్లర్ అంశాలు డిజిటల్ ప్రేక్షకులను ఆకట్టుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని భావిస్తున్నారు. దీంతో చైతన్య సినిమా కోసం ముందుగానే భారీ పెట్టుబడి పెట్టడానికి ఓటీటీ సంస్థలు ఆసక్తి చూపినట్లు సమాచారం.

అలాగే నాగ చైతన్యకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఓటీటీ ద్వారా ఇతర భాషల ప్రేక్షకుల్లోనూ మంచి గుర్తింపు ఉంది. ఇటీవల కాలంలో ఆయన సినిమాలు డిజిటల్ ప్లాట్ ఫామ్స్ లో కూడా మంచి ఆదరణ పొందినట్లు తెలుస్తోంది. ఆ అంశం కూడా వృషకర్మ డీల్ కు కలిసి వచ్చినట్లు చెబుతున్నారు. అలా ప్రస్తుతం ఓటీటీ మార్కెట్ నెమ్మదించినా, ట్రాక్ రికార్డ్, పెరుగుతున్న మార్కెట్, కొత్త తరహా కథలు ఎంపిక చేసుకోవడం, దర్శకుడిపై ఉన్న నమ్మకం వంటి అంశాలు నాగ చైతన్యకు డిమాండ్ తీసుకొచ్చినట్లు కనిపిస్తోంది. అందుకే వృషకర్మ విడుదలకు ముందే ఇండస్ట్రీలో ఇంతటి చర్చకు కారణమవుతోందని ట్రేడ్ పండితులు అభిప్రాయపడుతున్నారు.



స్రవంతి చోకరపు ఒక అందమైన జీవిత సందేశాన్ని పంచుకున్నారు

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com